వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 25 ఫిబ్రవరి 2025


### మదనపల్లె టమోటాకు

# ఐపిఎఫ్‌సి మద్దతు

**కురబలకోట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**

మిట్స్ కళాశాలకు చెందిన ఐపిఎఫ్‌సి మద్దతుతో మదనపల్లె టమోటాల కోసం బౌగోళిక సూచిక ట్యాగ్ ధరఖాస్తు సమర్పించిబడినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. మదనపల్లె టమోటా విభన్నమైన రుచి, ఆకృతి, ఆకర్షనీయమైన రంగుకు ప్రసిద్ధి చెందిందని స్థానిక ఆర్తిక వ్యవస్థలో చాలాకాలంగా ప్రధానమైన వ్యవసాయ ఉత్పత్తికి ఈ ప్రాంతం విలువైన వ్యవసాయ ఉత్పత్తిగా ప్రత్యేక గుర్తింపును రచించడానికి ప్రోత్సహించబడిందని తెలిపారు. ఏపిలోనే మదనపల్లె ఎం టమోటా ఫార్మర్స్ ప్రోడ్యూజర్స్ కంపెనీ లిమిటెడ్ మదనపల్లె టమోటాల కోసం బౌగోళిక సూచిక ట్యాగ్ కోసం చెన్నైలోని రిజిష్టరీ ఐపిఆర్ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకొందని ఆయన తెలిపారు. మిట్స్‌లో మేథో సంపత్తి, సౌకర్యాల కేంద్రం మదనపల్లె చట్టపరమైన మద్దతుతో దాఖలు చేశారని ఈ జియోట్యాగుల ప్రక్రియకు చట్టపరమైన ప్రతినిధిగా వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. ఈ అధికార పంటల్లో అడ్వయిజర్ ఆర్‌డి. డాక్టర్ తులసీరామ్‌నాయుడు, అసోసియేషన్ డీన్ డాక్టర్ శివయ్య పాల్గొన్నారు.

## లింగాల మండలంలో దారుణ హత్య

**పులివెందుల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :**



పులివెందుల నియోజక వర్గంలోని లింగాల మండలం పరిధిలోని దిగువపల్లి గ్రామంలో సోమవారం మధ్యాహ్నం కొప్పూరు గంగిరెడ్డి(73) అనే వ్యక్తి దారుణ హత్య కు గురయ్యారు. వివరాలలోకి వెళితే గంగిరెడ్డి పని నిమిత్తం తాను సాగుచేస్తున్న అరటి తోటలోకి వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వేట కొడవళ్లతో అతి కిరాతకంగా నరికి వేయడంతో సంఘటనా స్థలంలోనే గంగిరెడ్డి మృతి చెందాడు. విషయం తెలిసిన వెంటనే ఎస్సై మధుసూదన్ రావు సంఘటన స్థలానికి చేరుని మృత దేహాన్ని పరిశీలించారు. ఆధారాల కోసం క్లూస్ టీమ్‌ను పిలిపించారు. క్లూస్ టీమ్ పరిశీలించిన అనంతరం మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం పులివెందుల లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు తరలించారు. ఈ సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై తెలిపారు.

# బద్వేలులో అడ్డగోలుగా మట్టి తవ్వకాలు

**: అనుమతిచ్చారని లే అవుట్లకు మట్టి తరలింపు : రెవెన్యూ అధికారుల సహకారంతోనే మట్టిని తరలిస్తున్న మాఫియా : జేసీబీ, ట్రాక్టర్లను సీజ్ చేసిన అధికారులు**

**బద్వేలు, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):**

బద్వేలులో అడ్డగోలుగా మట్టి తవ్వకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. గతంలో ఒక ట్రాక్టర్ మట్టి తోలుకోవాలంటే అధికారుల అనుమతి తీసుకునేవారు. ఇప్పుడు అనుమతులులేకుండా రాత్రి సమయాలలో కొంతమంది రెవెన్యూ సిబ్బందికి మాముళ్ల ముట్టచెప్పి తవ్వకాలు సాగిస్తున్నారు. దీంతో ఆ పంచాయతీలలో పనిచేసే ప్రతి వీఆర్వోకు, సచివాలయ వీఆర్వోలు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అను మతులు తెచ్చామని ఏదో ఒక కాగితం చూపించడం అడ్డు వచ్చినవారికి డబ్బులు ముట్టచెప్పడం, మట్టిమా ఫియా రెచ్చిపోతుంటే అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.పది తవ్వకాలు జరిగితే నామమాత్రంగా ఒకటి మాత్రం పట్టుకోవడంతో అనుమానాలు రేకెత్తుతున్నాయి. డీకేటి లే అవుట్లకు ఇ ష్టానుసారంగా మట్టిని చెరువుల నుంచి తరలిస్తున్నారు. ఇరిగేషన్ అదికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యహరించడమే కాకుండా కొంతమంది మాముళ్ల తీసుకుని మట్టి తవ్వకాలకు సహకరిస్తున్నట్లు సమా చారం. సోమవారం అబ్బు సాహెబ్ పేట పరిసర ప్రాంతాలలో రాత్రిపూట మట్టి తవ్వకాలు జరుగుతుం డగా రెవెన్యూ అధికారుల సమాచారం మేరకు రెండు ట్రాక్టర్లు, రెండు జేసీబీలు సీజ్ చేశారు. ఏ అను మతితో మట్టిని తరలిస్తున్నారని ప్రశ్నించగా కడప ఇరిగేషన్ శాఖ అధికారులకు మట్టి అవసరమని దరఖా స్తుచేసుకోగా వారు పరిశీలించి రెవెన్యూ అధికారులకు ప్రతి పాధనలు పంపుతూ వీలైతే అనుమతులు ఇవ్వాలని ఇచ్చిన పత్రాన్ని ఆదారంగా చేసుకుని మట్టి తవ్వకాలు జరిపారు. ఈ మట్టి తవ్వకాలలో బ ద్వేలు ఇరిగేషన్ శాఖలో పనిచేసే ఓ అధికారి పాత్ర ఉన్నట్లు సమాచారం. అంతేకాకుండా అదికారులు ఇచ్చిన కాగితాన్ని బద్వేలు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో పనిచేసే సిబ్బందికి పంపినపుడు వాటిని పరిశీలించకుండానే అక్కడ పనిచేసే సిబ్బంది కూడా వారికి మట్టి తవ్వుకోమని చెప్పినట్లు తెలుస్తోంది. ఎవరి పాత్ర ఎంత ఉందో తెలియదు గాని, బద్వేలులో మాత్రం అడ్డగోలుగా మట్టి తవ్వకాలు జరుగుతు న్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదనేది స్పష్టంగా కనిపిస్తోంది. గత కొద్దిరోజులుగా బయనపల్లె పంచాయతీ సి. కొత్తపల్లె గ్రామంలో కూడా రాత్రి సమయాలలో అక్కడున్న చెరువు మట్టిని



బయటకు తరలించినట్లు సమాచారం. రాత్రి సమయాలలో అదికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తారని నిఘా ఉండదని భావించిన మట్టి మాఫియాకు చెందిన వ్యక్తులు ఆ ప్రాంత వీఆర్వోలతో కుమ్మక్కై చేస్తున్నట్లు స్పష్టంగా అర్థమవుతుంది. ఎప్పుడో ఒకసారి బయటకు వచ్చే సంఘటనలే వెలుగులోకి వస్తున్నాయి తప్ప నిత్యం జరిగే విషయాలపైన అధికారులు ఏలాంటి చర్యలు తీసుకోవడంలేదు. ఇప్పటికైనా అడ్డగోలుగా మ ట్టితవ్వకాలపై అధికారులు హుకుం జారీ చేయాలని చెరువులో తవ్వే మట్టిని అదుపుచేయాలని పలువురు కోరుతున్నారు.

### దివ్యమంగళ స్వరూపిణి

# అనంతపురం గంగమ్మ తల్లి



4వ పేజీలో

## ఏసీబీ వలలో చిక్కిన అవినీతి జౌళి శాఖ అధికారి కృష్ణయ్య

**లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు జౌళి శాఖ అధికారి కృష్ణయ్య తన కార్యాలయంలో అడ్డంగా దొరికిపోయాడు.**





**రాయచోటి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా, రాయచోటిలో చేనేత జౌళి శాఖ అధికారి కృష్ణయ్య సోమవారం లబ్ధిదారుల నుంచి తన కార్యాలయంలో రూ.70 వేలు లంచం తీసుకుంటూండగా ఏసీబీ అడిషనల్ ఎస్పీ విజయకుమారి ఆదేశాలతో కడప ఏసీబీ డీఎస్పీ జెస్సి ప్రశాంతి, సీఐలు జిల్లా జౌళి శాఖ అధికారి కృష్ణయ్యను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు అడిషనల్ ఎస్పీ విజయకుమారి తెలిపారు. ఫిర్యాదుదారుడు గత కొన్ని రోజులుగా తన హ్యాండ్లూమ్ ప్రొటెక్షన్ కంపెనీ రిజిస్ట్రేషన్ కొరకు కార్యాలయం చుట్టూ తిరిగి లంచం ఇవ్వలేక పోవడంతో అధికారులను ఆశ్రయించడం వలన లంచం అడిగిన చేనేత, జౌళి శాఖ ఏడి కృష్ణ మొదటి విడత రూ 70 వేలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండ్ గా ఏసీబీ అధికారులకు దొరికిపోవడంతో ఏడి పై కడపలో ఏసీబీడిఎస్పికార్యాలయంలో కేసు నమోదు చేసినట్లు వారు వివరించారు.

## ప్రజాస్వామ్యం పట్ల జగన్‌కు గౌరవం ఇదేనా ?

**టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్‌రాజు ధ్వజం**



రాజంపేటలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగన్ మోహన్ రాజు

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

జగన్‌లో నియంత పోకడలు ఇంకా పోలేదని ప్రజలు ప్రతిపక్ష హోదా లేకుండా తీర్పు ఇచ్చినా ఆయన వైఖరిలో మార్పు రాలేదని పదవి పోతుందని భయంతోనే అసెంబ్లీకి వచ్చి వెళ్లిపోయారని టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ రాజు ధ్వజం ఎత్తారు. ప్రజాస్వామ్యం పట్ల జగన్కు ఏమాత్రం గౌరవం లేదని విరుచుకుపడ్డారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాసన సభ్యత్వం రద్దు అవుతుందనే భయంతోనే వచ్చి వెళ్లిపోయారని, తన ఐదేళ్ల పాలనలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వైసిపి నేత ప్రజాస్వామ్యం రక్షించాలని అసెంబ్లీలో నినాదాలు చేయడం సిగ్గు చేటని విమర్శించారు. జగన్ హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంత దారుణంగా వ్యవహరించారో అందరికీ తెలుసని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజల తీర్పును శిరసా వహించి ప్రజా సమస్యల పట్ల పనిచేయాలి తప్ప పదవి కోసం కాదని హితవు పలికారు.2004లో పార్లమెంట్లో రాహుల్ గాంధీ, దశాబ్దాల క్రితం రాష్ట్రంలో వెంకయ్య నాయుడు, పుచ్చలపల్లి సుందరయ్యలాంటి గొప్ప నాయకులు ఏ హోదా లేకపోయినా,ఎన్నికలలో ఓటమి ఎదురైనా, ప్రతిపక్ష హోదాకు నోచుకోకపోయినా ప్రజా సమస్యలపై, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై పోరాడి ప్రభుత్వం దృష్టికి ఆ సమస్యలను తీసుకువచ్చి ఆదర్శ నాయకులు అనిపించుకున్నారని గొప్ప నేతలు ప్రజాతీర్పును గౌరవించి అసెంబ్లీలో ప్రజా సమస్యల కోసం తమ వాణి వినిపించి పోరాడారని గుర్తు చేశారు. ప్రజా తీర్పు పట్ల గౌరవం ఉంటే అసెంబ్లీకి రావాలని జగన్‌ను కోరారు. అంతేతప్ప అర్హత లేని పదవులు కోరడం సిగ్గుచేటు అన్నారు. రాజకీయ విజ్ఞత ఉన్న నేతలు ఎవరు ఇలా రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా చట్టసభల్లో ప్రవర్తించరని విమర్శించారు. అసెంబ్లీకి వచ్చి ప్రతిపక్ష హోదా లేదని వెళ్ళిపోయారంటే జగన్కు పదవులు అంటే ఎంత వ్యామోహమో,ఎంత పిచ్చో అర్థమవుతుందని అన్నారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన జగన్ మోహన్ రెడ్డి తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీలో తన గళం విప్పు తానని చెప్పడం చూస్తుంటే ఆయన ఎలాంటి నాయకుడో అర్థమవుతుందన్నారు.జగన్ రెడ్డి నాటకాలు చూస్తుంటే రాజకీయాలకంటే సినిమాలలో నటిస్తే బాగుంటుందని జగన్ రాజు ఎద్దేవా చేశారు.ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బనసయ్య నాయుడు,పోలి చెరువు సంఘం అధ్యక్షులు నాగేశ్వర నాయుడు, పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు,మాజీ మండల అధ్యక్షులు కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు, దరూరు చైతన్య నాయుడు,కళాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇలా వేశారు అలా అయింది

**చిట్వేలి,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**



చిట్వేలి గ్రామ ప్రధాన రహదారిలో రోడ్ల గుంతలను ఆదివారం మరమ్మత్తులు చేయగా సోమవారం ఉదయానికి గుంతలకు వేసిన తారు కలిపిన కంకర రోడ్డంతా వ్యాపించడంపై విమర్శలు గుప్పుమంటున్నాయి. ప్రభుత్వం తాత్కాలిక రోడ్ల మరమ్మతులకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చించినప్పటికీ; గుత్తేదారులు మాత్రం లాభార్జనే ధ్యేయంగా పనిచేస్తున్నారన్న విమర్శలు గట్టిగా వినిపించాయి. ఇబ్బందిని గుర్తించక యధావిధిగా ప్రయాణం చేస్తే ప్రమాదాలు తప్పవని పలువురు ఆరోపిస్తున్నారు. ఇక బైకు నడిపే వారు జాగ్రత్తగా వెళ్తే తప్ప అదుపు తప్పే ప్రమాదం ఉందని వాపోతున్నారు. ఇలాంటి ఇబ్బంది కేవలం చిట్వేలి లోనే కాదు మండల వ్యాప్తంగా చేపట్టిన రహదారి గుంతల పూడ్చివేత పనుల్లో కనిపిస్తూ ఉందని పలువురు అంటున్నారు. ఇలాంటి మరమ్మత్తులను నిర్వహణపై అధికారులు పర్యవేక్షణ ఉండాలని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

**మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా**

**మదనపల్లె, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**




ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

ఆప్కాస్ రద్దుచేయద్దు, మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మస్తాన్‌లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా జరుగుతున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో మున్సిపల్ కార్మికులకు మినిట్స్ రూపంలో ఇచ్చిన హామీ పత్రాన్ని అమల పరచాలని, పదవీ విరమణ వయస్సు 60సంవత్సరాలకు పెంచి బెనిఫిట్స్ అమలపరుస్తూ జీఓ విడుదల చేయాలన్నారు. కార్మికులకు ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయాలన్నారు. కార్మికుల సమస్యలపై ఈనెల 28న రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మార్చి 3న కలెక్టరేట్ వద్ద ధర్నా, 6న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ముభారక్, పట్టణ కార్యదర్శి తిరుమలప్పలు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పట్టించుకోకపోతో ఆందోళనకార్యక్రమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, వృద్విరాజ్, గంగులప్ప, వంశీ, ఉమారాణి, బాగ్యలక్ష్మి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం మాలే పెద్దయ్యస్వామి

**చిన్నమండెం ఫిబ్రవరి 24 ప్రబాతవార్త:**



మండలంలోని దేవగుడిపల్లి గ్రామం కురవపల్లి సమీపంలో చింతోళ్ల మాలేలో వెలసిన పెద్దయ్య స్వామి భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్నాడు.భక్తులు ఇక్కడ ఈశ్వరుణ్ణి పెద్దయ్య స్వామిగా కొలుస్తారు.దేవరెద్దును ఇలవేల్పుగా చేసుకొని ప్రతి ఏడాది శివరాత్రి ఉస్తవాలతో ప్రారంభమై మరుసటి రోజు మీలే తిరునాళ నిర్వహించడం జరుగుతోంది.అందులో భాగంగా బుదవారం శివరాత్రి రోజునుండి 3 రోజులు ఉస్తవాలు నిర్వహిస్తారు.శివరాత్రి రోజు సాయంత్రం చెలగోలమ్మ అని పిలుచుకొనే దేవతా మూర్తులను కోమటిపూలబావి లో శుద్ధి చేసి అక్కడనుండి మెరవనిగా తీసుకొచ్చి దేవరిల్లు అని పిలుసుకొనే ఆలయంలో కొలువు తెరుస్తారు.అదేరోజు దేవరెద్దు ను పుజారి శ్రీనివాసుల్ రెడ్డి గృహం జలావాండ్ల పల్లె నుండి మెరవణి గా తీసుకొచ్చి దేవగుడిపల్లి లో దేవరిల్లు వద్ద కొలువు తెరుస్తారు.అక్కడ జాగారం సందర్భంగా వివిద సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.భక్తులు కొబ్బరి కాయలు కొట్టి మొక్కుకొంటారు. మరసటి రోజు గురువారం ఉదయం 4 గంటలకే దేవరెద్దును డప్పు వాయిద్యాలు వానసంచా పేలుళ్ళ మధ్య మెరవనిగా మాలేకు తీసుకెళతారు.అప్పటినుండి అక్కడ మాలే తిరునాల ప్రారంభమోతుంది.అక్కడ కొలువుతీరిన పెద్దయ్య స్వామికి భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కుకొంటారు. కొత్తగా వివాహాలు అయిన మండిపల్లి,చింతోళ్ల దంపతులు కోనేరులో స్నానం చేసి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి మొక్కు చెల్లించుకొంటారు.వీరి కుటుంబాలలో ఇది అనాదిగా వస్తోంది.అలాగే సంతానం లేని మహిళలు కోనేరులో మునిగి దేవరెద్దు వద్ద వరపడతారు.వారిపై నుండి ఎద్దు దాటి వెళుతోంది.ఇలా వరపడిన వేలాదిమందికి సంతానం కలిగింది.ఈ కార్యక్రమం అనాదిగా వస్తోంది.సంతానం కలిగిన వారు వారి సంతానం తో వచ్చి మొక్కుబడులు చెల్లించుకొంటారు.స్వామికి ముడుపులు చెల్లిస్తారు. సాయత్రం బండారు చిదిగే కార్యక్రమం వుంటుంది ఇది భక్తులు అత్యంత భక్తితో రిలకిస్తారు.ఆ రోజు రాత్రి మాలేలోనే ఉండి శుక్రవారం ఉదయం దేవరెద్దు మెరవనిగా మళ్లీ జాలావాండ్ల పల్లె చేరడంతో మాలే వుస్తవాలు ముగుస్తాయీ.భక్తుల చేయూతతో నిర్మించిన నిర్మాణాలతో మాలే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోంది.మాలే తిరునాలకు మండల వాసులే కాక వివిద ప్రాంతాలనుండి వేలాధిగా తరలి వస్తారు.

**రవాణా యువజన శాక మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భారీ అన్నదానం**

27 గురువారం రోజు మండలంలోని దేవగుడిపల్లి గ్రామం చింతోళ్ళ మాలే జరగబోయే మాలే పెద్దయ్య స్వామి తిరుణాల మహోత్సవ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును.కావున నియోజకవర్గ ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా మంత్రి కోరారు.

### నాటు సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే

# నవోదయం 2.0 కార్యక్రమం లక్ష్యం

**నాటు సారా అమ్మకాలపై టోల్ ఫ్రీ నెంబర్14405 కు ఫిర్యాదు చేయవచ్చు.**

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**రాయచోటి, ఫిబ్రవరి 24ప్రభాత వార్త**

అన్నమయ్య జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే నవోదయం 2.0 కార్యక్రమం లక్ష్యం అని, నాటు సారా అమ్మకాలపై టోల్ ఫ్రీ నెంబర్ 14405 కు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో నవోదయం 2.0 కార్యక్రమానికి సంబంధించి జిల్లా ఎక్సైజ్ శాఖ వారి ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాటు సారా పై ప్రజల్లో అవగాహన కల్పించి నాటు సారా నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలు మరియు పట్టణాలలో అవగాహన సదస్సులు నిర్వహించి నాటు సారా వల్ల ప్రజలకు కలిగే ఆర్థిక సామాజిక ఇబ్బందులపై ప్రజల్లో అవగాహన పెంచడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను దృష్టిలో పెట్టుకొని అవగాహన కార్యక్రమాలు నిర్వహించి జిల్లాను నాటుసార రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఎక్సైజ్ శాఖ అధికారులను సిబ్బందిని ఆదేశించారు. నాటు సారాను ఎట్టి పరిస్థితులలో తాగవద్దని జిల్లా కలెక్టర్ ప్రజలకు సూచించారు. నాటు సారాను అమ్మిన, రవాణా చేసిన, నిల్వ ఉంచిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని, నాటు సారా తయారీ, రవాణా, మరియు అమ్మకాలపై ఫిర్యాదులను రాష్ట్రస్థాయి కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్14405 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన్ రావు ఎస్‌డిసి రమాదేవి, జిల్లా ఎక్సైజ్ అధికారి మధుసూదన్, శాఖసిబ్బంది పాల్గొన్నారు.



## హౌసింగ్ రీ సర్వేని వీఆర్వోలు వేగవంతం చేయాలి

**- తహసీల్దార్ మహేశ్వరీభాయ్**

**కలికిరి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**

మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు హౌసింగ్ రీ సర్వే కార్యక్రమాన్ని వీఆర్వోలు వేగవంతం చేయాలని తహసీల్దార్ మహేశ్వరీభాయ్ ఆదేశించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సమస్యలపై వీఆర్వోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం హౌసింగ్ పథకంలో లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇళ్లకు పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో వీఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అదే విధంగా ఫ్రీహోల్డ్ భూముల రీ సర్వేపై వీఆర్వోలు క్షేత్రస్థాయిలో పర్యటించి సమాచారం సేకరించాలన్నారు. రెవెన్యూ సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు ఇచ్చిన వెంటనే వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సేకరించి పరిష్కరించే దిశగా వీఆర్వోలు కృషి చేయాలని తహసీల్దారు ఆదేశించారు. రెవెన్యూ సమస్యలు పరిష్కరించడంలో వీఆర్వోలు నిర్లక్ష్యం వహిస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు. తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రీవెన్స్‌డే కార్యక్రమం నిర్వహించి ప్రజలు, రైతుల నుంచి సమస్యలపై అర్జీలు స్వీకరించి సమస్యలు పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీటీ నవీన్, మండల సర్వేయర్ రెడ్డప్ప, వీఆర్వోలు దశరథ, గౌరీ, రెడ్డిరాణి, నరేంద్రకుమార్‌రెడ్డి, నరేష్‌కుమార్, శిల్పాకుమారి, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## నెట్టితే కానీ.. కదలని ఆర్టీసీ బస్సు.

**చిట్వేలి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:**

అసలే విద్యార్థుల కోసం కేటాయించిన ఆర్టీసీ బస్సు అది. సమయానికి వెళితే తప్ప గమ్యం చేరే పరిస్థితి లేదు. బస్సు పాసులు నమ్ముకుని గంటలకు కొద్దిగా వేచి ఉన్న విద్యార్థులకు బస్సులు నిర్వహణ సరి లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. సోమవారం మంగళంపల్లి సర్వీస్ పేరుతో నడిచే ఆర్టీసీ బస్సు సెల్ఫ్ మోటర్ పనిచేయక స్టార్ట్ కాని పరిస్థితి.ఇందులో విద్యార్థులే అధికంగా ఉండటంతో బస్సు నడవడానికి విద్యార్థులు నెట్టే పరిస్థితి ఎదురైంది. ప్రతినిత్యం బస్సు ఇబ్బందులను గుర్తించి సరి చేయవలసిన అధికారులు ఏమయ్యారున్న విమర్శలు వినబడ్డాయి. బాధ్యతలున్న బస్సు డ్రైవర్ ఇబ్బంది ఉన్న బస్సును ఎలా తీసుకొస్తారని సంబంధిత ప్రయాణికులు ఆరోపించారు.



## మహాశివరాత్రి ఉత్సవాలు చరిత్రలో నిల్చిపోవాలి

తంబళ్లపల్లె ఫిబ్రవరి24 ప్రభాతవార్త :



మల్లయ్య కొండ మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా నిర్వహణ చరిత్రలో మిగిలిపోవాలని ఈవో ముని రాజా తో పాటు కార్యనిర్వాహక కమిటీ సభ్యులకు సూచించారు. అనంతరం కొండపై వేసిన తాగునీటి బోరు నీటిని సేవించి కొండపై నీరు పడడం స్వామి వారి మహిమేనని కొనియాడారు. శివరాత్రి మహా పర్వదినాన భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్తు, వైద్య సౌకర్యం, భక్తుల రవాణా సౌకర్యం, భోజన వసతి, మౌలిక సదుపాయాలపై అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేసి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట ఈవో మునిరాజా, రికార్డు అసిస్టెంట్ కొండకిట్ట,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వినోద్ కుమార్, మెకానిక్ మాధవరెడ్డి, కార్యదర్శి రామకృష్ణ, ఉత్తమ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, బేరి శ్రీనివాసులు, కృష్ణమూర్తి నాయుడు, సుధాకర్ రెడ్డి, రామలింగారెడ్డి , సామిరెడ్డి, నరేంద్ర, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ పనులపై శ్రద్ధ వహించాలి.

కలకడ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

పారిశుద్ధం పనులపై శ్రద్ధ వహించాలని సర్పంచ్ కే విశ్వనాథ, ఎంపీడీవో అబ్దుల్ రహీం పంచాయతీ సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు. సోమవారం మండలంలోని బాలయ్యగారి పల్లి పంచాయతీ పరిధిలో ఉన్న పరిసర ప్రాంతాలను సర్పంచ్ కె విశ్వనాథ నాయుడు మరియు ఎంపీడీవో అబ్దుల్ రహీం వారి పర్యవేక్షణలో జరికోన వద్ద జరుగుతున్నటువంటి పారిశుధ్య కార్యక్రమాలు ను వీక్షించడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ తరపున సదరు జరిగిన భక్త జనాలకు త్రాగునీటి సౌకర్యము మరియు మజ్జిగ ఏర్పాటు చేయవలసిందిగా గ్రామపంచాయతీ వారికి గౌరవ ఎంపీడీవో ఆదేశాలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో గౌరవ మండల ఏవో రమణ ప్రకాష్ ,సీనియర్ అసిస్టెంట్ ప్రతాప్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కె దేవేంద్ర పాల్గొన్నారు.

## చిరు వ్యాపారస్తుడు పై దాడి

మదనపల్లి క్రైమ్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త.

చిరు వ్యాపారుడిపై దాడి జరిగిన సంఘటన సోమవారం మదనపల్లిలో చోటుచేసుకుంది. బాధితుని కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదన పల్లి పట్టణం అమ్మ చెరువు మిట్ట కు చెందిన రమణయ్య (59) తోపుడు బండి పై చిరు వ్యాపారం చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆదివారం రాత్రి ఆయన నీరు గట్టు వారి పల్లె టమోటా మార్కెట్ వద్ద వేరుశెనగ కాయలు విక్రయిస్తుండగా మద్యం సేవించిన ఇతర వ్యక్తులు ఆయన వద్ద వేరుశెనక్కాయలను కొనుగోలు చేసి డబ్బులు అడగగా దాడి చేశారు. దాడిలో గాయపడిన రమణయ్యను మదనపల్లి ఆసుపత్రిలో చికిత్సలు చేయిస్తున్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైతు ఉత్పత్తి దారుల సంఘ కార్యాలయం ప్రారంభం

రామసముద్రం ఫిబ్రవరి 24ప్రభాతవార్త



మండలం గుంతల పేట గ్రామంలో నాబార్డ్,నాఫెడ్ వారి ఆధ్వర్యంలో టెరి సంస్థ ప్రోక్షహంతో రైతు ఉత్పత్తి దారుల సంఘ కార్యాలయం ను ఆ సంఘ సీఈఓ ప్రియాంక సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నాబార్డ్, నాఫెడ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం రైతు ఉత్పత్తి దారుల సంఘాలను ఏర్పాటు చేస్తుందని ,దీని ద్వారా ఒక్కోసంఘంలో పది మంది రైతులు డైరెక్టర్లు గా ఉంటూ మిగిలిన వారు సంఘ సభ్యులు గా ఉంటారని తెలిపారు. ఈ సంఘ సభ్యులు ఒక్కొక్కరు రూ వెయ్యి చెల్లించి సభ్యులుగా నమోదు చేసుకోవాలన్నారు. వీరి ద్వారా ఏర్పడిన మూలధనంకు కేంద్ర ప్రభుత్వం అదనంగా నిధులు మంజూరు చేసి సంఘ ఆర్థికాభివృద్ధి కి తోర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతు ఉత్పత్తి దారుల సంఘ అన్నమయ్య జిల్లా కోఆర్డినేటర్ రమణ మాట్లాడుతూ జిల్లాలో పిటిఎం,ములకలచేరువు,గాలివీడు, పెద్దమండ్యం మండలాలలో ఇలాంటి సంఘాలను ఐదు ఏర్పాటు చేస్తూన్నామని, ఇందులో రామసముద్రం మొదటిదని రమణ తెలిపారు. ఈ రైతు సంఘం ద్వారా త్వరలో నే ఎరువులు,మందులు తదితర సేవలు అందుబాటులోకి రానున్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు ఉత్పత్తి దారుల సంఘ అకౌంటెంట్ శంకర,సంఘ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## వీసీ ప్రకాష్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసిన

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండలం యోగివేమన యూనివర్సిటీ నూతన వీసీ ప్రకాష్‌బాబును ఏపీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అందెల బాల ఓబయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బి.విజయ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల మొక్కను బహుకరించి ఘనంగా సత్కరించారు. సోమవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైవీయూ వైస్ చాన్సలర్‌గా వచ్చిన ప్రకాష్‌బాబు మరెన్నో పెద్ద పదవులు అలంకరించాలని అలాగే యూనివర్సిటీ మంచిగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చీమలపెంట రాజన్న, జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

## టక్కోలు రైతు సేవా కేంద్రం ఆకస్మిక తనిఖీ

సిద్దవటం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



మండలంలోని టక్కోలు రైతు సేవా కేంద్రాన్ని సోమవారం బద్వేలు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. నాగరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. టక్కోలు రైతు సేవా కేంద్రంలో ఆయన పలు రకాల రిజిస్టర్లను పరిశీలించారు. అలాగే ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమీక్షించారు. ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పని సరిగా ఉండాలని సూచించారు. రబీ సీజన్‌లో సాగైన ప్రతి పంటను ఈ పంట నమోదు చేసి ఈకేవైసీ పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు ఆకుల వంశీ, శివ, ఫణీంద్ర, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సింగరయ్య, జ్యోతి, చిన్నక్క, నిమ్మకాయల పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో రెగ్యులర్ డాక్టర్లను నియమించాలి

మదనపల్లె, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :



జిల్లా కలెక్టర్‌కు విన్నవిస్తున్న దృశ్యం

మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రిలో రెగ్యులర్ వైద్యులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే డాక్టర్లను నియమించాలని బివైఎస్ రాష్ట్ర అధ్యక్షులు పునిత్ జిల్లా కలెక్టర్ శ్రీదర్ చామకూరికి విన్నవించారు. సోమవారం బహుజన యువసేన బివైఎస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో 24మంది రెగ్యులర్ సీనియర్ డాక్టర్లు ఉండేవారన్నారు. ఇటీవల డాకర్లను బదిలీ చేయడం జరిగిందన్నారు. ఆసుపత్రికి ఉన్న డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ హోదా కూడా తీసివేశారన్నారు. రెవెన్యూ డివిజన్ పరిధిలో ఉన్న పెద్ద ఆసుపత్రిలో వైద్యులు లేకపోవడం వల్ల రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉన్న డాక్టర్ల అందరికి బదిలీ చేయడం వల్ల అత్యవసర చికిత్సలకు వచ్చే రోగులు ఇతర ప్రాంతాలకు రెఫర్ అవుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వాసుపత్రిని పరిశీలించి రోగులకు మెరుగైన వైద్యచికిత్సలు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, జిలానీబాషా, జగదీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గోరాన్‌చెరువులో గ్రామసభ

గాలివీడు, ఫిబ్రవరి 24(ప్రభాతవార్త):

మండలంలోని గోరాన్‌చెరువు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు మంగళవారం ఉదయం 11 గంటలకు సర్పంచ్ దాదినేని దీప్తి అధ్యక్షతన మండల అభివృద్ధి అధికారి జవహర్‌బాబు, విస్తరణ అధికారి శ్రీనివాసులుల ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేయబడునని పంచాయతీ కార్యదర్శి సరోజమ్మ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలోని దాసరివాండ్లపల్లెలో ఏర్పాటు చేసియున్న శ్రీ షిరిడీ సాయి పౌల్ట్రీ ఫారంని కొనసాగించాలా? మూసివేయాలా? అనే అంశంపై గ్రామ పంచాయతీ ప్రజల ఆమోదం కోరుట గురించి గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని కావున గ్రామస్తులు అందరూ హాజరుకావాల్సిందిగా కోరడమైనదని ఆమె తెలిపారు.

## పోస్ట్ కార్డుల ద్వారా విజ్ఞాపన చేసిన కార్మికులు

బద్వేల్ అర్బన్ ఫిబ్రవరి 24 ,ప్రభాతవార్త





పొరుగు సేవల కార్మికుల కోసం గత వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్కాస్ సంస్థను రద్దు చేయాలని ఫిబ్రవరి 6వ తేదీ నాడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఆప్కాస్ సంస్థను రద్దు చేస్తే ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని తదితర సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పోస్ట్ కార్డుల ఉద్యమంలో భాగంగా బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రివ నారా చంద్రబాబు నాయుడుకు పోస్ట్ కార్డుల ద్వారా తమ విజ్ఞాపన తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు కాలువ నాగేంద్రబాబుమాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆప్కాస్ సంస్థను రద్దు పరచి ఆ స్థానంలో ప్రైవేటు ఏజెన్సీలను ప్రవేశపెడతామని నిర్ణయించడంతో ఆప్కాస్‌లో ఉన్న పొరుగు సేవల కార్మికులందరిలోనూ తీవ్ర భయాందోళన నెలకొన్నదని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యనిర్వహక అధ్యక్షులు దియ్యాల హరి, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు, ఉపాధ్యక్షులు దియ్యాల దేవమ్మ,గంటా శ్రీనివాసులు, సహాయ కార్యదర్శులు నాగరపు సత్యరాజు, బద్వేలు ప్రవీణ్ కుమార్, రంగనాయకులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నక్కలపల్లి సమ్మర్ స్టోరేజ్ లో పనులు పరిశీలన

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :



మున్సిపాలిటీ పరిధిలో నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు అటు మున్సిపల్ అధికారులు, తెదేపా నాయకులు కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం సమ్మర్ స్టోరీ కి సంబంధించి పనులు ప్రారంభమయ్యాయి. దీనికి సంబంధించి 15 ఫైనాన్స్ నిధులతో పనులు చేసేందుకు నిధులు మంజూరు కావడంతో దాదాపు రూ.70 లక్షలతో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు 3మోటర్, పైపులైన్లకు సంబంధించి వాటిని బిగించి పంపుల ద్వారా నీటి సమస్య పరిష్కరించేందుకు పనులు జరుగుతున్నాయి. ఈ పనులను మున్సిపల్ కమిషనర్ రాముడు, డిఈ చిదానంద రెడ్డి, ఏఈ వెన్నెల పరిశీలించారు. అలాగే పులివెందుల పట్టణం లో నీటి సమస్య తలైతకుండా ఉండేందుకు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి వేసవి తరుణం రావడంతో అధికారులు దృష్టికి నీటి సమస్యలు రాకుండా చూడాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. మొత్తానికి 15 ఫైనాన్స్ ద్వారా జరుగుతున్న మోటర్లు పనుల్లో ద్వారా పులివెందుల పట్టణంలో దాదాపు నీటి సమస్య తలెత్తకుండా ఉంటుందని మున్సిపల్ అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు చిన్న రంగాపురం సుబ్బారెడ్డి, సారాయిపల్లి అంకాల్ రెడ్డి, సిద్దయ్య, అక్రమ్, సుధాకర్ రెడ్డి, తెదేపా నాయకులు మున్సిపల్ అధికారులు ఉన్నారు.

## పూర్వపు ప్రాథమిక విద్యకు బలోపేతం చేయాలి

బ్రహ్మంగారిమఠం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:



బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని ప్రతి అంగన్వాడి కేంద్రంలో పూర్వపు ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని జిల్లా సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారి, దశరథరామిరెడ్డి పేర్కొన్నారు, జిల్లా పరిషత్, బాలుర ఉన్నత పాఠశాలలో గత వారం నుండి జరుగుతున్న అంగన్వాడి కార్యకర్తలు అవగాహన కార్యక్రమానికి 120 రోజులు శిక్షణలు పూర్తిచేసుకుని ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ పు విద్యను బలోపేతం ప్రతి అంగన్వాడీ కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతోనే అంగన్వాడి స్థాయి నుండి చిన్నారులు అక్షరాభ్యాసం మొబైల్ ద్వారా అభ్యాసాలు నేర్పించే ఒకటో తరగతి వెళ్ళాక అక్షరాలను గుర్తుపట్టే విధంగా చూడాలని అంగన్వాడి కేంద్రాలలో ప్రైమరీ సెంటర్ గా పెట్టే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిడిపిఒ, సావిత్రి , మండల విద్యాశాఖ అధికారులు, పుల్లయ్య వెంకటేశ్వర్లు అంగన్వాడి సూపర్వైజర్, శారద ప్రత్యూష, ట్రైనింగ్ కోఆర్డినేటర్ రామ్మూర్తి అన్వర్ భాష సుబ్బయ్య, జయ చంద్ర, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి, సిఆర్పిలు ఓబయ్య సురేష్ బాల గురయ్య, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎండిఓ

ముద్దనూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

మండలంలోని చెన్నారెడ్డిపల్లె గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద 20 లక్షల రూపాయల నిధులతో మంజూరైన సిమెంటు రోడ్డు నిర్మాణం పూర్తయింది. క్యూరింగ్ లో ఉన్న ఈ రోడ్డును సోమవారం నాడు ఎంపీడీవో అలవలపాటి ముకుంద రెడ్డి పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మరియు అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో అభివృద్ధి పనులపై ఏదైనా సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ ముని కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## వాళీశ్వరస్వామి బ్రహోత్సవాలు ప్రశాంతంగా జరగాలి

రామసముద్రం ఫిబ్రవరి 24ప్రభాతవార్త



మండలం ఆర్ నడింపల్లె పంచాయతీ బలసముద్రం గ్రామ సమీపంలో వెలసిన వాళీశ్వరస్వామి ఉత్సవాలు ప్రశాంతంగా జరగాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుంటా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని మదనపల్లె డిఎస్పీ దర్బార్ కొండయ్య నాయుడు తెలిపారు. సోమవారం మండలానికి విచ్చేసిన ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో వాళీశ్వరస్వామి ఆలయన కమిటీ సభ్యులు, దేవదాయ శాఖ ఈఓ రామణతో ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా వాళీశ్వరస్వామి కొండకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా ఆలయ కమిటీ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇందుకు అవసరమైన పోలీస్ సిబ్బందిని తాము నియమిస్తామని డిఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పీ దర్బార్ కొండయ్య నాయుడు, సీఐ సత్యనారాయణ, ఎస్సై జి. రవికుమార్, ఈఓ రమణ, ఆలయకమిటీ సభ్యులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందిస్తాం

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

రాబోయే వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం అందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కులాయప్ప, మేరీ షర్మిల రాణి తెలియజేశారు. సోమవారం వారు మాట్లాడుతూ రాబోయే రోజులలో ఎలాంటి విద్యుత్తు సమస్యలు లేకుండా ఉండేలా చూస్తున్నామని ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 8.30 ల నుండి మధ్యాహ్నం 1.00 గ్గ. ల వరకు గుంతపల్లి సబ్ స్టేషన్ లో లో పవర్ ట్రాన్స్ఫార్మర్ ర్మర్ లో ఆయిల్ చేంజ్ చేస్తున్న కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఇందుకోసం ప్రజలంతా సహకరించాలని వారు కోరారు.

## ఉపాధి హామీ పథకం పనుల పరిశీలన

కలికిరి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



మండలంలోని గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరై జరుగుతున్న పనులను సోమవారం కలికిరి మండలం ఏపీవో సుజాత పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీవో సుజాత మాట్లాడుతూ కూలీలు పనులు లేవని బయటికి వెళ్లకుండా గ్రామాల్లోని వారికి పనులు కల్పించాలనేదే ఉపాధి హామీ ముఖ్య ఉద్దేశమన్నారు. రైతులు, కూలీలు ఉపాధి హామీ పనులు కావాలని దరఖాస్తు చేసుకుంటే వారికి వెంటనే పనులు మంజూరు చేయడం జరుగుతుందని ఏపీవో తెలిపారు. మండలంలోని రైతులు, కూలీలు ఉపాధి హామీ పథకం పనులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రవీంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కడప-చెన్నై జాతీయ రహదారిలో రోడ్డు ప్రమాదం

సిద్దవటం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

మండలంలోని కడప-చెన్నై జాతీయ రహదారి మాధవరం గ్రామం శీతల గంగమ్మ ఆలయం సమీపాన సోమవారం రాత్రి కారు, ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఎస్‌కేఆర్ నగర్‌కు చెందిన కృష్ణయ్య(68) అనే వ్యక్తికి గాయాలయ్యాయి. హైవే పెట్రోలింగ్ పోలీసులు చెప్పిన కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కడప-చెన్నై జాతీయ రహదారిలో కడప నుంచి చాముండేశ్వరి పేటకు వస్తున్న ఆటో తిరుపతికి వైపు నుంచి కడపకు వెళ్తున్న కారు ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ ఖాదర్ బాషా, ఆటో నడుపుతూ వస్తున్నాడని జరిగిన ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న కృష్ణయ్యకు బలమైన గాయాలు తగలడంతో 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించామన్నారు. ఢీకొన్న కారు కడప వైపుఉ వెళ్లిపోయిందని తెలిపారు.

## వాహణ తనిఖీ

ఖాజీపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



ఖాజీపేట సీఐ మోహన్ సోమవారం నాడు ఖాజీపేట-కమళాపురం రోడ్డులో సుంకేసుల గ్రామం వద్ద వాహణాల తనిఖీలను నిర్వహించారు. ఈ సంధర్భంగా రికార్డులు లేని వాహణాలకు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ వాడని వాహణ చోదకులకు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా వాహణదారులకు పలు సూచనలు చేశారు. వాహణదారులు తమ వాహణంతో పాటు వాహణ రిజిస్ట్రేషన్, వాహణ భీమా, డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్ తదితర రికార్డులు తప్పనిసరి అని డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహణం నడపడం, మద్యం సేవించి వాహనం నడవడం, అధిక వేగంతో వాహనాలను నడపడం, త్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ లాంటివి చేయకూడదని అలా చేసినచో జరిమానాతో పాటు శిక్ష సైతం అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు గంగ నుంచి నీటి సరఫరాపై సర్వే

దువ్వూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



మైదుకూరు నియోజికవర్గంలోని దువ్వూరు, చాపాడు మండలాలకు శాశ్వతంగా మంచినీటిని అందించేందుకు గాను చల్లబసాయి పల్లె వద్ద గల తెలుగుగంగ రిజర్వాయర్ నుండి నీటి సరఫరా కొరకు ఆర్‌డబ్ల్యూ శాఖ అధికారులు సర్వే మొదలు పెట్టారు. ఇందులో భాగంగా మండలంలోని 23గ్రామ పంచాయతీల్లో ఉన్న సురక్షిత మంచి నీటి పథకాలకు ముందుగా పైప్‌లైన్ ద్వారా నీరు అందిస్తారని అలాగే రక్షిత నీటి పథకం లేని చోట వాటిని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తారన్నారు. ఈ పథకానికి సుమారు 300 కోట్ల రూపాయలు ఖర్చు అవుతందని అంచా వేస్తున్నారు. ఈ పథకం కార్యరూపం దాల్చి అమల్లోకి వస్తే దువ్వూరు, చాపాడు మండలాలలో మంచినీటి సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు అధికారులు ప్రణాళికలు సిద్ధంచేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తున్నట్లు తెలిపారు.

## సమస్యలు వెంటనే పరిష్కరించండి

దువ్వూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



రెవెన్యూ సమస్యలపై వివిధ సదస్సులలో వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ అక్బర్ బాషా అన్నారు. సోమవారం స్థానిక తహసల్దార్ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా వినతిపత్రాలను స్వీకరించారు. తర్వాత వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లోనూ, రీ సర్వే గ్రామాల్లోనూ వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటికి పరిష్కార మార్గం చూపాలన్నారు. అలాగే సోమవారం కొలతలు, ఆన్‌లైన్ చేయాలని కోరుతూ రైతులు ధరఖాస్తు అందజేశారు. వీటిని సంబంధిత అధికారులకు పంపుతున్నారు. ఈ కార్యక్రమంలో డీటీ వేణుగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక తరలింపులు ఆపండి.

పెనగలూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



మండలంలోని చెయ్యరు నదిలో ఇసుక క్వారీల నుండి ఒబిలి గ్రామం మీదుగా నిత్యం ట్రాక్టర్లతో ఇసుక రవాణా చేస్తున్నారనీ దీని ద్వారా ఒబిలి గ్రామం ప్రజలు దుమ్ము ధూళిలో ఉక్కిరిబిక్కిరి అయి అనేక రోగాల బారిన పడుతున్నారని వెంటనే ఇసుక క్వారీల నుండి ఇసుక తరలింపును ఆపి ప్రజల ప్రాణాలను కాపాడాలని మండల సిపిఐ కార్యదర్శి గానుగపెంట ఆదినారాయణ అన్నారు. సోమవారం ఆయన ఉదయం 11 గంటలకు ఒబిలి గ్రామం పక్కన చెయ్యరు ఇసుక క్వారీల వలన ఇబ్బందులు పడుతున్న గ్రామాలను పరిశీలించడం జరిగింది. ఇప్పటికైనా పొల్యూషన్ అధికారులు స్పందించి వెంటనే ఒబిలి గ్రామం నుండి తరలించే ఇసుక క్వారీలను బంద్ చేసి అక్కడ ఉన్న ప్రజలు ప్రాణాలను కాపాడాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వీరి లక్ష్మీనారాయణ, డిహెచ్‌పిఎస్ మండల నాయకుడు పి శివశంకర్, గ్రామస్తులు కరిముల్ల, ఒబిలి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నగర వాసుల సమస్యలను పరస్కరిస్తాం..

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:



కడప వాటర్ గండిలో ఉన్న బోరుల నుంచి కడప నగరానికి తాగునీరు సరఫరా అవుతుందని, కడప వాటర్ గండి నుంచి పలు మార్గాల గుండా ఎడేచ్చగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని వైకాపా కార్పొరేటర్ లు మల్లికార్జున త్యాగరాజు, బాబు, రామ లక్ష్మారెడ్డి, ఐస్ క్రీమ్ రవి, సుబ్బరాయుడు, శివకోటిరెడ్డి ఆరోపించారు. ఈ మేరకు సోమవారం కడప నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. మైన్స్, పోలీస్ అధికారులతో చర్చించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ జాప్యం లేకుండా ప్రజా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఆర్ ఓ లు కన్నయ్య, విజయభాస్కర్ గౌడ్, డి ఈ ఈ లు వేణుగోపాల్, రాజేష్, కృష్ణ కుమార్, చంద్రశేఖర్, టీపీఓ సెక్షన్ శివకుమార్ పాల్గొన్నారు.

## 27మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక

మదనపల్లె, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డుగల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 27మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు తెలిపారు. టివిఎస్ సదరన్ పాస్టనర్స్ లిమిటెడ్ కంపెనీ వారు ప్రాంగణ ఎంపికలు నిర్వహించగ కళాశాలలోని వివిధ విభాగాల నుంచి ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి ఏడాదికి రూ.3లక్షల వేతనం ఇవ్వనున్నట్లు కంపెనీ హెచ్‌ఆర్ మేనేజర్ సయ్యద్‌హుస్సేన్ తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి అభినందించారు. భవిష్యత్తులో మరిన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంటు అధికారి మనోజ్‌కుమార్, వివిధ విభాగాదిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కవిసమ్మేళనలో డాక్టర్ ఎస్‌కె బాషాకు అవార్డు ప్రధానం

మదనపల్లె, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

కవి సమ్మేళనలో మహీర్‌జమాలి డాక్టర్ ఎస్‌కె.బాషాకి హజరత్ షాహీమీరా ఔలియా అవార్డు ప్రధానం చేశారు. కడపలో ఇటీవల జరిగిన కవి సమ్మేళనలో షహామీరియా పీఠాధిపతి సయ్యద్‌షా మహమ్మద్ హుస్సేనీబాషా షహామీరీ కడప వారి చేతుల మీదుగా ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్‌కె.బాషా మాట్లాడుతూ జీవితకాలంలో తాను ఉర్దూ బాషాభివృద్ధికి చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డును అందజేశారన్నారు. ఇప్పటికే ఎన్నో అవార్డులు అందుకొన్న తనకు ఇది మరొక్క గౌరవం బాధ్యతను ఉంచిందన్నారు. రాష్ట్ర స్థాయిలో అవార్డు అందుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. ఆయనకు అవార్డు రావడం పట్ల పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## మహాశివరాత్రి పోస్టర్ల ఆవిష్కరణ

కురబలకోట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:

అంగళ్ళు సమీపంలోని మల్లయ్యకొండలో వెలసిన శ్రీ అఖండ మల్లేశ్వర స్వామి మహాశివరాత్రి పోస్టర్లను తంబళ్లపల్లె టిడిపి ఇన్‌చార్జ్ దాసరపల్లె జయచంద్రారెడ్డి ఆలయం వద్ద ఫోస్టర్లను ఆవిష్కరించారు. మహాశివరాత్రిని పురష్కరించుకొని ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని ఆలయ చైర్మెన్ కాకర్ల క్రిష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ సీడ్ మల్లికార్జుననాయుడు, టిడిపి నాయకులు జంగా రాఘవరెడ్డి, రెడ్డిశేఖర్‌రెడ్డి, రమణప్ప, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వంలో అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌పై వర్క్‌షాపు

కురబలకోట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:





అంగళ్ళుకు సమీపంలోని విశ్వం కళాశాలలో సోమవారం మైక్రోసాఫ్ట్ భారత ప్రభుత్వం సంయుక్తంగా అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వర్క్‌షాపును నిర్వహించింది. ఈ వర్క్‌షాపుకు రీసోర్స్‌పర్సన్‌లు ప్రతాప్‌రెడ్డి, ఎస్‌.ఎం.అశ్రప్, లింగరాజు బెన్నీలు పాల్గొని అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రాముఖ్యతల గురించి భవిష్యత్తుకు అవకాశాలు, పరిశ్రమల్లో దాని ప్రత్యేకతను గురించి వివరించారు. విద్యార్థులకు అర్టిఫిషియల్‌పై అవగాహన కల్పించడంతో పాటు పరిశ్రమ అవసరాలు, ఉద్యోగ అవకాశాలు తాజా ట్రెండ్స్ వంటి అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి వర్క్‌షాపులు విద్యార్థులకు ఉపయోగపడుతాయ ని, నైపుణ్యాలను పెంపొందించడానికి ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. ఈవర్క్‌షాపులో బిటెక్, ఎంబిఏ విద్యార్థులు అసోసియేషన్ డీన్ డాక్టర్ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులను వెలివేయవద్దు

లక్కిరెడ్డిపల్లి; ఫిబ్రవరి 24, ప్రభాత వార్త

క్షయ వ్యాధి గ్రస్తులను వెలివేయకుండా ఆదరించాలని క్షయ వ్యాధి సూపర్వైజర్ హరి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో క్షయ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ రోగి దగ్గినప్పుడు తుమ్మినప్పుడు క్షయ క్రిములు గాలి ద్వారా ఇతరులకు వ్యాప్తి చెందుతాయని వీటికి దూరంగా ఉండాలన్నారు రెండు వారాలకు మించి దగ్గు గళ్ళ జ్వరము బరువు తగ్గుట ఆకలి తగ్గడం ఉమ్మిలో రక్తం పడటం ఇలాంటి లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి సంప్రదించాలన్నారు అన్ని ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా గల పరీక్ష ఎక్రేస్ ఆధునికమైన సీబీఎన్ ఏఏటి మరియు ఆర్టిపిసి తో పరీక్ష చేయించుకోవాలన్నారు క్షయ వ్యాధి ఉన్నవారు ఆరు నెలలకు సరిపడే ఖరీదైన మందులు ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని వీటిని సద్విని చేసుకోవాలన్నారు క్షయ వ్యాధి గ్రస్తునికి చికిత్స సమయంలో నెలకు ప్రభుత్వం ..500 పోషకాహారం కొరకు ఆర్థిక సాయం ప్రభుత్వ అందిస్తుందన్నారు వీటిని ప్రతి ఒక్కరు సభ్యులు చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి సిహెచ్ఓ రవీంద్ర ఆరోగ్య సిబ్బంది కుమారి యమలమ్మ విద్యార్థులు పాల్గొన్నారు



## జాతీయస్థాయి టెక్నికల్ సదస్సుకు అపూర్వస్పందన

రాయచోటి ఫిబ్రవరి 24 ప్రభాత వార్త



అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నాడు పాలిటెక్నిక్ (డిప్లమో) విద్యార్థుల కోసం నేషనల్ లెవెల్ టెక్నికల్ ఫెస్ట్ సాయి సృజన 2ర025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి వివిధ విభాగాల అధిపతులు మరియు విద్యార్థిని విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం వరుసగా నాలుగు సార్లు టెక్నికల్ ఫెస్ట్ నిర్వహించిన ఘనత శ్రీ సాయి కళాశాలకే దక్కుతుందని వ్యక్తం చేస్తూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు టెక్నికల్ స్కిల్స్ ను పెంపొందించుకోవాలని సూచించారు. ఇలాంటి టెక్నికల్ ఈవెంట్స్ యందు పాల్గొనడం వలన వివిధ అంశాలపై పట్టు సాధించగలరని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి. బాలాజీ, పాలిటెక్నిక్ విభాగపు ఇంచార్జ్ వి.ప్రతాప్ రావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు సుబ్బారావు, ప్రేమ్ కుమార్, అరుణ, ఇక్బాల్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

**DATE OF BIRTH & NAME CHANGE**

I BHAYYANGARI JAMRUD BASHA, S/o B NABI SAHEB, residing at D.No. 1-96, Bazar Street, Kalakada, Annamayya District, Andhra Pradesh, India. Hereby declare that there were errors in the details mentioned in my Passport. In my Passport bearing Passport No. P7112274, my name and date or birth were mistakenly mentioned as (Incorrect Name) DANDU ZAMRUD BASHA, (Incorrect Date of Birth) 26-12-1978, instead of (Correct Name) BHAYYANGARI JAMRUD BASHA, (Correct Date of Birth) 01-01-1985.

## జాతీయస్థాయి ఫెస్టివల్‌లో ఏఐటిఎస్ విద్యార్థిని ప్రతిభ

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)



మదనపల్లి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఈ నెల 21, 22 తేదీలలో నిర్వహించిన "ఏ ఎస్ హెచ్ వికెఇ 25" జాతీయ స్థాయి ఫెస్టివల్‌లో అన్నమాచార్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ విద్యార్థి రెండవ సంవత్సరం సిఎస్ఇ విద్యార్థిని సాయిలూష కొట్టి టెక్నికల్ క్విజ్ విభాగంలో రెండవ బహుమతి గెలుచుకున్నారు. ఈ ఫెస్టివల్‌లో దేశవ్యాప్తంగా అనేక విద్యాసంస్థల నుండి విద్యార్థులు పాల్గొని, వివిధ సాంకేతిక, సాంస్కృతిక, క్రీడా పోటీల్లో తమ ప్రతిభను నిరూపించుకున్నారు. ఈ ఘన విజయాన్ని పురస్కరించుకుని అన్నమాచార్య విశ్వవిద్యాలయ ఉపకులపతి ఈ. సాయిబాబారెడ్డి, అన్నమాచార్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ప్రిన్సిపాల్ ఎస్.ఎం.వి. నారాయణ, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఎన్. మల్లికార్జునరావు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగ అధిపతి డా. ఎం. సుబ్బారావు సాయిలూష కొట్టిని హృదయపూర్వకంగా అభినందిస్తూ, ఈ విజయాన్ని ఇనిస్టిట్యూట్ గర్వించదగిన సంఘటనగా అభివర్ణించి మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రతినిధులు, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అత్తిరాలలో వేడుకగా బ్రహ్మోత్సవాలు



(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

క్షేత్రం అత్తిరాలలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు వేడుకగా జరుగుతున్నాయి. సోమవారం శ్రీ కామాక్షి త్రేతేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాల్లో పిగిలికూట ఉత్సవ ఉభయదారుడిగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు పాల్గొన్నారు. రమేష్ నాయుడు పిగిలి కూట ఉత్సవంలో పాల్గొని స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. శివరాత్రికి లక్షలాదిమంది భక్తులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తారు అన్నారు. కావున అధికారులు అందరూ కూడా తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడవలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమణ జీకే నాగరాజు ఆర్ఎస్ఎస్ ప్రచారక్ అఖిల్ శశింద్రబాబు గుండ్రాతి విజయకుమార్ గణేష్‌బాబు పాల్గొన్నారు.

## పోస్ట్ ద్వారా సీఎం దృష్టికి మున్సిపల్ సమస్యలు



రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికులు పోస్ట్ ద్వారా ముఖ్యమంత్రికి తమ సమస్యలు తెలియజేశారు. ప్రధానంగా ఆప్కాస్ రద్దు చేస్తే మున్సిపల్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఉత్తరం ద్వారా ముఖ్యమంత్రికి మున్సిపల్ కార్మికులు లేఖలు పంపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేల్ రవికుమార్, మున్సిపల్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పివి రమణ, జిల్లా కోశాధికారి లక్ష్మీదేవి, మున్సిపల్ యూనియన్ నాయకులు ఎం. రమణ, బాలాజీ, ప్రమీల, సురేష, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## అవగాహన సమావేశం

ముద్దనూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



మండల తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అధికారులతో తహసీల్దార్ వరద కిషోర్ రెడ్డి మరియు మండల వ్యవసాయ అధికారి వెంకట క్రిష్ణారెడ్డి సంయుక్తంగా కలసి సోమవారం రోజు రైతు రిజిస్ట్రీ రికార్డులను ఆమోదం కొరకు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సిబ్బంది గ్రామ స్థాయిలో సొంత పొలం కలిగిన రైతులకు రిజిస్ట్రేషన్ చేసారని ఆ వివరాలు మరల గ్రామ రెవెన్యూ అధికారుల లాగిన్‌లో పున పరిశీలించి ఆమోదం చేస్తే తహసీల్దార్ లాగ్ఇన్‌లో పరిశీలించి ఆమోదిస్తారు అని తెలిపారు. ఈ రికార్డులను అన్నిటినీ కూడా గ్రామ విఆర్ఓలు పరిశీలించి ఆమోదించాలి అన్నారు. ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలి అన్నారు.ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ రికార్డులు పెండింగ్ లేకుండా చూసి మండల ప్రగతిని ముందంజలో ఉంచాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి నూతన విగ్రహ ప్రతిష్ట

సుండుపల్లి, పిబ్రవరి 24, ప్రభాతవార్త:



మండలంలోని రాయచోటి, రాయవరం, పింఛ, రాజంపేట రోడ్లకు కూడలిలో బైరావగుట్ట సర్కిల్ నందు మడితాడు గ్రామ మాజీ సర్పంచ్ ప్రస్తుత డీలర్ రుద్రరాజు. రాజమోహన్ రాజు ఆధ్వర్యంలో శ్రీ వీరంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ ప్రారంభోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది.రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. తదనంతరం అన్నసంతర్పణలో భక్తాదులకు మరియు ప్రజలకు బోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజమ్మ, డాక్టర్ బలరామరాజు, పెద్దినేని కాల్వ గ్రామ మాజీ సర్పంచ్ కె సుబ్బరామరాజు, పి ఎన్ కాల్వ మాజీ సర్పంచ్ టి రాజగోపాల్, తెలుగుదేశం నాయకులు వెంకటేష్ నాయుడు, రాజంపేట పార్లమెంట్ వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి దామోదర్ నాయుడు,కాంచన రెడ్డయ్య, జనసేన నాయకులు జి.శ్రీనివాసరాజు, నంద్యాల సిద్దయ్య, ప్రతాప్ రెడ్డి, మాధురి విద్యా సంస్థలు అధినేత రెపన సుధాకర్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కిసాన్ సమ్మాన్ నిధి యోజనపై అవగాహన సదస్సు

సుండుపల్లి, పిబ్రవరి 24, ప్రభాతవార్త :



మండల పరిధిలోని చిన్నగొల్లపల్లి పంచాయతీలోని 24, 25 జరిగిన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్‌నిధి అవగాహన సదస్సు లో బిజెపి సుండుపల్లి మండల అధ్యక్షులు ఎస్‌వి రామన్‌గౌడ్ మాట్లాడుతూ. ఇది కేంద్ర ప్రభుత్వ పథకం. 2018 డిసెంబర్ 1 నుంచి ఇది అమల్లోకి వచ్చింది. దీని కింద సాగు చేసే భూమి ఉన్న రైతులకు పంట పెట్టుబడి సాయం అందిస్తుంది. ఏడాదికి రూ. 6 వేలను ఈ స్కీమ్ కింద రైతులకు ఇస్తుంది. ఇక్కడ డబ్బులు నేరుగా లబ్ధిదారుల అకౌంట్లలోనే డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబిటి) ద్వారా జమవుతాయి. రూ. ఇక్కడ విడతల వారీగా అందిస్తుంది. ప్రతి విడతకు రూ. 2 వేల చొప్పున ప్రతి 4 నెలలకు ఓసారి 3 విడతలుగా ఇస్తుంది. 18 విడతలు డబ్బుల్ని విడుదల చేసింది. 19వ విడతలో24022025 వ తేదిన 10.32 కోట్ల మంది లబ్ధిదారుల అకౌంట్లలో డబ్బులు పడ్డాయి. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ లో పనిచేస్తున్న మన్సూర్, కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## శ్రీ మల్లికార్జునస్వామి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట

రామసముద్రం, ఫిబ్రవరి24,ప్రభాతవార్త



మానేవారిపల్లి గ్రామ పంచాయతీ, మానేవారిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జునస్వామి ఆలయంలో సోమవారం నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి మదనపల్లి వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలోటెలికామ్ సభ్యులు కరీముల్లా, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రామచంద్రారెడ్డి,మండల కన్వీనర్ కేశవరెడ్డి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, అరికెల జయరామిరెడ్డి,తిమ్మారెడ్డి, సుబ్బారెడ్డి, బుడ్డారెడ్డి, రమణారెడ్డి, రెడ్డివీరే గౌడ్, జిల్లా బిసి సెక్రటరీ బాలాజీ, సర్పంచ్ బాలప్ప, తిమ్మయ్య, శంకరప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లయ్యకొండలో ఇరుముడి

తంబళ్లపల్లె ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ః



ఇరుముడి సమర్పిస్తున్న జయచంద్రారెడ్డి.

తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి, సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, కురబలకోట మండల అధ్యక్షుడు సురేంద్ర గతవారం శివమాల ధరించారు. సోమవారం వీరు కురబలకోట మండలం అంగళ్ల మల్లయ్య కొండలో ఇరుముడి ధరించి మధ్యాహ్నం తంబళ్లపల్లె మల్లయ్య కొండ చేరుకుని భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రధాన అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జున స్వామి లు మంత్రోచ్చారణల మధ్య మహాశివునికి ఇరుముడి సమర్పించారు. ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి బృందానికి పూలమాలలు మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, తులసీధర్ నాయుడు, ఉత్తమ రెడ్డి, బేరి శ్రీనివాసులు, ఈవో ముని రాజా, ఆలయ అర్చకుడు ఈశ్వరప్పలు ఘన స్వాగతం పలికారు. వేలాదిమంది పార్టీ కార్యకర్తలు, ప్రజలు, భక్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిద్ధమ్మ, కొటాల శివకుమార్, ఆదిరెడ్డి, సోమశేఖర్, ఆనంద్, రామచంద్ర, సుధాకర్ రెడ్డి, రామలింగారెడ్డి, సామిరెడ్డి, రెడ్డప్ప, అల్లావుద్దీన్, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## దళితులకు అప్పగించాలని తాసిల్దార్‌కు వినతి



పెద్దమండెం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

భారతీయ అంబేద్కర్ సేన అన్నమయ్య జిల్లా కమిటీ నిర్మాణంలో భాగంగా బాస్ కన్వీనర్ ముత్యాల మోహన్ సోమవారం పెద్దమండెం మండలం విచ్చేసి సామాజిక ఉద్యమంలో 12 సంవత్సరాల పూర్తి చేసుకొని 13వ సంవత్సరంలో అడుగుపెట్టిన శుభసందర్భంగా భారతీయుల సంస్కృతిని పరిరక్షించడానికి భారతీయ సంస్కృతి న్యాయపోరాటం ఉద్యమాలు చేస్తున్న యువసేన భారతీయ అంబేద్కర్ యువసేన అని అన్నారు దళితులకు సంబంధించిన బీసీ రిజర్వేషన్ ల్యాండ్ ల్యాండ్ సీలింగ్ భూములు అన్యాక్రాంతమై అగ్రవర్ణాల వారు భూములు స్వాధీనం చేసుకున్నారని వాటిని సర్వే నిర్వహించే వారి భూములు వారికి దళితులకు అప్పగించాలని సోమవారం తహసిల్దార్ సయ్యద్ అహ్మద్‌కు వినతి పత్రం అందించారు. అలాగే మండలంలో తరాలు మారిన కుల వ్యవస్థ ఇప్పటికీ కొనసాగుతుందని నిర్మూలన కోసం సివిల్ రైట్స్ డే నిర్వహించాలని దళితులకు కనీస అవసరాలు రోడ్లో కాలువలు నీటి వసతి లైట్లు తదితర కనీస అవసరాలను కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే కొన్ని గ్రామాల్లో కనీసం స్మశాన వాటికి కూడా లేదని అన్నారు వాటిని పరిశీలించి అధికారులు స్థలం కేటాయించాలని కోరారు ఈ కార్యక్రమంలో రామలక్ష్మణ లక్ష్మీనారాయణ భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు మరింత ముందుకు సాగాలి



మైదుకూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:

మండలంలోని కెవికె ఒనిపెంట నందు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ సమారోహ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో డాక్టర్ శ్రీ విద్యారాణి, మాట్లాడుతూ ప్రభుత్వ సాయం రైతులకు 19వ విడత 9.8 కోట్ల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరగా అందులో 2.41 కోట్ల మహిళా రైతులే లబ్ధి పొందడం ఆనంద దాయకం అన్నారు. డాక్టర్ శ్రీ కాంతిశ్రీ, మాట్లాడుతూ రైతు పథకాల ద్వారా వచ్చే సొమ్ముతో ప్రాసెసింగ్ విధానాలు పాటించేందుకు ప్రయత్నించి డబ్లింగ్ ఆఫ్ ఫార్మర్ ఇన్ కమ్ అనేది సాధ్యం అవుతుందని అన్నారు. అలాగే డాక్టర్ ఫిరోజ్ హుస్సేన్ మాట్లాడుతూ రైతులు సమాజంలో అత్యంత గౌరవనీయులు అని వారు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో 68 మంది రైతులు పాల్గొని ప్రత్యక్ష ప్రసార కార్యక్రమ వీక్షించి ప్రధానమంత్రి నరేంద్ర మోది ప్రసంగం ఆద్యంతం వీక్షించారు. కార్యక్రమంలో ఆదర్శ రైతులు మహిళా రైతులు పాల్గొని తమ అనుభవాలను ఇతరులతో పంచుకున్నారు. బాల నరసింహారెడ్డి, పోతులూరయ్య, ఓబయ్య, వెంకటరామయ్య, శివరామయ్య, ఆదర్శ రైతులు, పంట సాగులో మెలకువలు, మార్కెటింగ్ గురించి తోటి రైతులకు వివరించారు.

## టిబి ఓడిపోతుంది దేశం గెలుస్తుంది

వాయల్పాడు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:

క్షయ వ్యాధి ఓడిపోతుంది దేశం గెలుస్తుంది అని హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ మరియు టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి ఆదేశాల మేరకు సోమవారం మండల లోని వడ్డిపల్లి లో టి.బి. వ్యాధి పై ప్రజలు మరియు విద్యార్థులు కు అవగాహనా కార్యక్రమం టి.బి. వ్యాధి మాసోత్సవాలలో భాగంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుచు రెండు వారాలకు పైబడి దగ్గు ఉన్నా, దగ్గినపుడు గళ్ళ పడటం, గళ్ళలో రక్తం పడటం, రోజు సాయంత్రం జ్వరం రావడం, గస, ఆయాసం, నీరసం, ఆకలి లేకపోవుట, బరువు తగ్గడం, చాతిలో నొప్పి వంటి లక్షణాలు ఉంటే క్షయ వ్యాధి అయి ఉండవచ్చు అని అనుమాన పడి సమీపంలో ఉన్న ఆశాకార్యకర్తనుగాని ఆరోగ్య సిబ్బందిని గాని సంప్రదించి వ్యాధి నిర్ధారణ కొరకు గళ్ళ పరీక్షలు, నిర్వహించి నిర్ధా రణ ఐతే చికిత్స పూర్తిగా ఉచితము ఆరు నెలలు మందులు డాట్స్ ద్వారా అందించబడును క్షయ వ్యాధి లేని సమాజం స్థాపిద్దాం అన్నారు. అనంతరం నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమము లో ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ, టి. బి. పర్యవేక్షకులు నాగిరెడ్డి ఎమ్. ఎల్. హెచ్. పి. మోనిక, ఏ. ఎన్. ఎమ్. మళ్ళీశ్వరి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



## రికార్డులు తనిఖీ చేసిన డిఎల్‌పిఓ

యర్రగుంట్ల ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సోమవారం జమ్మలమడుగు డిఎల్పిఓ తిమ్మక్క రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శికి సిబ్బందికి పారిశుధ్యం పై సూచనలు చేయడమే కాకుండా ఇంటి పన్నులు లైసెన్స్ ఫీజు వసూలు గురించి పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. మార్చి 15వ తేదీ నాటికి నూరు శాతం పన్నులు వసూలు చేయటానికి చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్ద నరసింహులు, ఈవోపిఆర్‌డి రంతుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి జాఫర్, సచివాలయ సిబ్బంది హాజరయ్యారు.

## ఉపాధి కూలీలకు 150 పని దినాలు



రైతు పొలంలో ఫారంపాండ్ పనులను పరిశీలిస్తున్న పిడి

పీలేరు ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కరువు మండలాల్లో ఉపాధి కూలీలకు 150 పని దినాలు కల్పిస్తున్నట్లు అన్నమయ్య జిల్లా డ్వామా పిడి వెంకటరత్నం తెలిపారు. పీలేరు మండలం, ముడుపులవేముల పంచాయతీ, కుమ్మరపల్లిలో సుబ్రహ్మణ్యం అనే రైతు పొలంలో సోమవారం ప్రారంభించిన ఫారం పాండ్ పనిని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కూలీలతో పిడి మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు కరువు మండలాల్లో 150 రోజుల పని దినాలు కల్పించడం జరుగుతుందన్నారు. వర్షపు నీరు వృధా కాకుండా రైతులు తమ మామిడి తోటల్లో ఫారం పాండ్లు త్రవ్వుకుని నీటిని నిలువ చేసుకునేందుకు కృషి చేయాలని చెప్పారు. ఈ తనిఖీల్లో డ్వామా పీడీ వెంట పీలేరు మండల ఏపీఓ అశోక్ రెడ్డి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## శనగ పంటను పరిశీలించిన అధికారులు



యర్రగుంట్ల ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:

కమలాపురం వ్యవసాయ సబ్ డివిజన్లలోని కమలాపురం వల్లూరు, యర్రగుంట్ల, వివిఎన్ పల్లి మండలాలలో ఐ ఎన్ డి జి ఏ పి పద్ధతిలో పప్పు సెనగ పంటను సోమవారం సేంద్రియ సోమవారం సేంద్రీయ ఉత్పత్తుల ధ్రువీకరణ రాష్ట్ర అధికారి ఆర్ వెంకట సునీల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు సేంద్రియ పద్ధతులు పాటించాలన్నారు. సేంద్రియ పద్ధతిలో పండించిన శనగకు మార్కెట్ ధర కన్నా 20 శాతం అధిక ధర లభిస్తుందన్నారు. ఈ సందర్భంలో పప్పు శనగ పంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహించి సేంద్రియ ఉత్పత్తులపై రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారులు శ్రీకాంత్ రెడ్డి, సరస్వతి, సాయి జ్యోతి, శ్యాంబాబు గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## జూనియర్ సివిల్ జడ్జెస్ నియామకాల నోటిఫికేషన్ రద్దు చేయాలి

పీలేరు ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:



ఇటీవల విడుదల చేసిన జూనియర్ సివిల్ జడ్జెస్ పోస్టుల నోటిఫికేషన్ రద్దు చేసి ఎస్సీ వర్గీకరణ జరిగాకే న్యాయమూర్తుల నియామక ప్రక్రియను చేపట్టాలని మాదిగల అభివృద్ధి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది, ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు పల్లెపాగు శ్రీనాథ్ మాదిగ న్యాయవాదుల తరపున కోరారు. సోమవారం ఆయన పీలేరులో మీడియాతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ఉపాధ్యాయ నియామకాలు ఆపినట్లే, జూనియర్ సివిల్ జడ్జెస్ రిక్రూట్మెంట్ కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేసేంతవరకు నిలపాలన్నారు. జూనియర్ సివిల్ జడ్జి నియామకాల్లో మాదిగలకు గత 75 ఏళ్లుగా అన్యాయం జరుగుతూనే ఉందని తెలిపారు. కాబట్టి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విషయాన్ని పరిశీలించి జూనియర్ సివిల్ జడ్జి పోస్టుల నియామకాల కోసం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని కోరారు. అలా చేయకపోతే మాదిగ జాతికే ఆంధ్రప్రదేశ్ లో తీవ్ర అన్యాయం జరుగుతుందని చెప్పారు. మాదిగలకు న్యాయస్థానాలలో ఇప్పటివరకు ఎలాంటి న్యాయం జరగలేదని, వర్గీకరణ జరిగితే మాదిగలకు కచ్చితంగా 9 శాతం న్యాయమూర్తుల ఖాళీలు అందుతాయి అలా జరగని పక్షంలో ఉమ్మడిగా ఎస్సీలకు కేటాయించిన నాలుగు పోస్టులు కూడా తిరిగి మాలలే పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలియజేశారు. కావున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ విషయంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వెంటనే జూనియర్ సివిల్ జడ్జిల నియామక ప్రక్రియను నిలుపుదల చేసి మాల మాదిగలకు సమ న్యాయం జరిగేలా చూడవలని విజ్ఞప్తి చేశారు.

## 8వ తరగతి విద్యార్థులు క్రికెట్ టీం లో ప్రతిభ




మైదుకూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులు ఈ నెల 23న జరిగిన 7వ కప్ క్రికెట్ (కర్నూలు)నందు ప్రతిభ కనపర్చారు 3వ స్థానం విజయాన్ని సాధించినందుకు మైదుకూరు జిల్లా పరిషత్ పాఠశాల పి.డిలు వినోనియా రాణి, చంద్రవతీ, హెడ్ మాస్టర్ రామ్ మోహన్, ఉపాధ్యాయులు సూర్యనారాయణ, మునయ్య, శ్రీనివాసులు,ఓబుల్ రెడ్డి,సురేంద్రనాయక్ బాబు, గురుమోహన్ ఉపాధ్యాయినిలు, అభినందనలు తెలియజేసారు.

## పోలీస్ స్టేషన్‌కు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాలు

మదనపల్లి క్రైమ్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త.



ఇంటర్మీడియట్ పరీక్ష పత్రాలు సోమవారం మదనపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరాయి. మార్చి 1 నుంచి జరగనున్న ఇంటర్ పరీక్షలు ఉండటంతో ముందుగానే ప్రశ్నాపత్రాలను పోలీస్ స్టేషన్లకు చేర్చారు. మదనపల్లెలో 8 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇందుకోసం మంగళవారం మూడో సెట్ ప్రశ్నాపత్రాలను చేర్చగా, మొదటి, రెండవ సెట్ ప్రశ్నపత్రాలు మంగళవారం మదనపల్లికి చేరనున్నాయి. ప్రశ్నపత్రాలను పోలీస్ స్టేషన్లో సీల్డ్ బాక్సర్‌లో బద్రపరిచారు.

## గ్రూప్ 2 అభ్యర్థులను దగా చేసిన కూటమి ప్రభుత్వం

సుండుపల్లి, పిబ్రవరి 24, ప్రభాతవార్త:



రాజకీయలబ్ధి కోసం అన్ని వర్గాలను మోసం చేయడమే చంద్రబాబునాయుడుకు అలవాటుగా మారిందని అన్నమయ్య జిల్లా వైసీపీ విద్యార్థి అధ్యక్షులు కిషోర్ రెడ్డి రాజంపేట వైకాపా విద్యార్థి విభాగం అధ్యక్షులు అబ్దుల్లా ఖాన్ విమర్శించారు. ఇదే మోసగిచ్చే అలవాటుతో నిరుద్యోగులను కూడా చంద్రబాబు నాయుడు ముంచేసారని అబ్దుల్లా ఖాన్ అన్నారు. గడచిన మూడు వారాలుగా గ్రూప్ 2 అభ్యర్థుల అభ్యంతరాలను వింటున్నట్టు నటిస్తూ, తప్పక న్యాయం చేస్తామని కల్లబొల్లి కబుర్లు చెబుతూ, చివర్లో తమ చేతుల్లో ఏమీ లేదని చేతులెత్తేయడం నిరుద్యోగులకు పట్ల చంద్రబాబు నాయుడుకు ఉన్న నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమని, విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ కూడా నిరుద్యోగులకు న్యాయం చేసే విధంగా గ్రూప్ 2 పరీక్షల కోసం చర్యలు తీసుకుంటామని ట్విట్ చేశారని, ఇలా ప్రభుత్వంలోని పెద్దలందరూ గ్రూప్ 2 అభ్యర్థులను నిట్ట నిలువునా ముంచేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలను భర్తీ చేస్తామన్న మాటలను మరిచిపోయిన కూటమి ప్రభుత్వ పెద్దలను రాష్ట్రంలో విద్యార్థి నిరుద్యోగ సంఘాలను ఏకతాటిపైకి తెచ్చి ప్రజా పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఇదే విధంగా నిరుద్యోగులను మోసం చేస్తే వైకాపా విద్యార్థి భాగం పక్షాన తాము పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని కిషోర్ రెడ్డి మరియు పఠాన్ అబ్దుల్లా ఖాన్ తెలిపారు.

## ఇంటిపట్టా ఇచ్చి మాట నెరవేర్చాలి : సీపీఐ




ఆందోళన చేస్తున్న సిపిఐ నాయకులు

పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:

పట్టణంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద కూటమి ప్రభుత్వం చెప్పిన వాగ్దానం ప్రకారం నియోజకవర్గంలోని తిరుపతి రెడ్డి కాలనీ భగత్ సింగ్ కాలనీ, పిపి కుంట, భాకరాపేట, సి కొత్తపల్లె కాలనీలలో ఉన్న ప్రతి పేదవాడికి రెండు సెంట్లు ఇంటి పట్టా ఇవ్వాలని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, పట్టణ సహాయ కార్యదర్శి కేశవులు పాలక ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల తహసిల్దార్ కార్యాలయం వద్ద చెన్నయ్య అధ్యక్షతన జరిగిన ధర్నాలో బద్వేల్ నియోజకవర్గంలో ఏడు మండలాలలో 30 వేల ఎకరాలు ప్రభుత్వ భూమి కబ్జా చేసి, జామాయిలు, బొప్పాయి, సపోటా, మామిడి వంటి పండ్లతోటలు వేసుకొని రికార్డులను తారుమారు చేసి గుంటూరు విజయవాడ విశాఖపట్నం ప్రాంతాల్లో ఉన్న వారికి అమ్ముకొని లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్న భూ బకాసురులను రెవెన్యూ అధికారులు పట్టించుకోకుండా కేవలం రెండు సెంట్లు ఇంటి జాగా కోసం రాత్రనకా పగలనకా, ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ,సిమ్మ చీకట్లో నివాసముంటున్న పేదలకు ఇంటి పట్టాలి ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు చెన్నయ్య,, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు సఫా, పిరయ్య, ఓబులేసు, శ్రీనివాసులు జ్యోతి, నాయబ్, హసన్ వల్లి, సాహిదా, విశ్వాసమా, గురమ్మ,, రామసుబ్బయ్య, శ్రీను వెంగయ్య, నిరుపేదలు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దుస్తుల పంపిణీ




పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:

చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సహకారం తో మండలం లోని ఈదుళ్లపల్లె, గుర్రప్ప గారి పల్లె ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 116 మంది బాల బాలికలకు సంస్థ వ్యవస్థాపకులు చిత్తా తోమాస్ రెడ్డి, డాక్టర్. గీతా దంపతులు సోమవారం ఉచితంగా దుస్తులను పంపిణీ చేశారు. వీటిని సంస్థ ప్రతినిధి ప్రసాద్ రెడ్డి, జి శ్రీకాంత్‌రెడ్డిలు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో చిన్న బహుమానంగా ఈ దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయినిలు, విద్యార్థినులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి చేసుకోండి

తంబళ్లపల్లె ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ః



మండలంలో సొంత భూమి కలిగిన రైతులు రైతు విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పక చేయించుకోవాలని మండలంలోని ఏఈఓ లు రైతులకు అవగాహన కల్పించారు. ఏవో రమణ కుమార్ ఆదేశాల మేరకు ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని వేగవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ (డిజిటలైజేషన్) చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడి) ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనున్నట్లు చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు, రాయితీలు పొందాలంటే సొంత భూమి రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలన్నారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పెట్టుబడి, ఎరువులు రాయితీలు, పంటల బీమా, పంటలకు కనీసం మద్దతు ధర, పంటల రుణాలకు సులువుగా ఉంటుందన్నారు. ప్రతి రైతు పట్టాదారు పాసు బుక్కు లేదా వన్ బి, ఆధార్ జిరాక్సిలు, ఆధార్ లింకు కలిగిన ఫోన్ తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో ఏఈవోలు సురేష్, అంబేద్కర్, సచివాలయాల పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా మెడికల్ క్యాంప్

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

పట్టణంలో సైదా గారి వీధిలో మన ప్రజా సేవా సమితి కార్యాలయం నందు ఆదివారం సద్భావన సేవా సంఘం, మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్,మన ప్రజా సేవా సమితి సంయుక్తంగా ఉచిత మెగా మెడికల్ నిర్వహించారు. ఈ క్యాంపులో ముఖ్య అతిథి మాజీ మున్సిపల్ చైర్మన్ వివిఎస్ ముక్తియార్, మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు. వైద్యులు నాగ రవీంద్ర, శ్రావణ్ కుమార్, శ్రీకాంత్, షమనాజ్, కరిముల్లా షా ఖాద్రి, భారత్ ల్యాబ్ టెక్నీషియన్స్ ఇబ్రహీం, ఖాసిం పాల్గొన్నారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపులో 200 మందికి ఉచితంగా పరీక్ష చేసి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం,మన ప్రజా సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండి అయూబ్ ఖాన్,గౌరవ అధ్యక్షులు గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి. సద్భావన సేవా సంఘం అధ్యక్ష కార్యదర్శులు అల్లాబకాష్, శేఖర్ సభ్యులు లక్ష్మిరెడ్డి, కింగ్ బాషా, మహమూద్, ఫరాన్, యూసుఫ్ పాల్గొన్నారు.



# దివ్యమంగళ స్వరూపిణి అనంతపురం గంగమ్మ తల్లి

భక్తుల కొంగుబంగారం అనంతపురం గంగమ్మ తల్లి
సంతానం లేని వారికి సంతానం ఇవ్వడమే అనంతపురం గంగమ్మ తల్లి
జాతర చేరుకోవడానికి అన్ని జిల్లాల నుండి బస్సు సౌకర్యం
బ్రిటిష్ కాలం నుండి గంగమ్మ తల్లి కి గట్టి బందోబస్తు
27 న రాత్రి గొల్లపల్లి అమ్మవారు జాతరకు రాక
1న నిండు తిరుణాల 2 న మైలు తిరుణాల
1 వ తేదీ రాత్రి రేలారే రేలా , జబర్దస్త్ మరియు ఆర్కెస్ట్రా
27 న రాత్రి గొల్లపల్లి గంగమ్మ జాతరకు బయలుదేరును
1 న రాత్రికి రంగురంగుల బాణసంచా కార్యక్రమం
రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి రాక





లక్కిరెడ్డిపల్లి; ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

అమ్మలగన్న అమ్మ ఇంటి ఇల వేల్పు మా తల్లి కరుణించమ్మా బిడ్డలను కరుణించి కాపాడమ్మా... వర బడిన వారికి వడి నింపమ్మా తల్లి అంటూ వేసుకుంటూ గంగమ్మ తల్లికి భక్తులు అమ్మవారికి మహాశివరాత్రి పర్వదినాల పురస్కరించుకొని పతి ఏడాది లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామం గొల్లపల్లిలో చెల్లు వంశీయుల ఇంటిలో కొలువై ఉన్న గంగమ్మ అమ్మవారు గంగమ్మ జాతర రాయలసీమకే తల్లి మానికంగా పేర్కొనవచ్చు. కొన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన గంగమ్మ జాతర రాయలసీమ జిల్లాల్లోని ప్రత్యేకతను సంతరించుకోవడాన్ని నిదర్శనంగా చెప్పవచ్చు. బ్రిటిష్ హయాంలోని జాతరకు వేల సంఖ్యలో ప్రజలు వచ్చేవారు. దీనిని దృష్టిలో ఉంచుకొని అప్పట్లోనే భారీ బందోబస్తును ఏర్పాటు చేసి వారిని కడపలో పొందుపరిచారు. చారిత్రక నేపథ్యంలోనే గంగమ్మ జాతర ప్రసిద్ధి చెందింది. ప్రతి ఏడాది మహాశివరాత్రి పండగ ముగిసిన రోజునే జాతరను ఘనంగా నిర్వహిస్తుంటారు. జాతర జిల్లా నుండి కాకుండా రాయలసీమలో జిల్లాలోని అనంతపురం, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు, ఇతర జిల్లాల నుండి కూడా పెద్ద ఎత్తున భక్తులకు విచ్చేస్తుంటారు. మండల పరిధిలోని చౌటపల్లి గ్రామం గొల్లపల్లి కొలువైన గంగమ్మ అదే మండలం గ్రామం పుట్టినిల్లుగా పూర్వీకులు చెప్తుంటారు. అదే రోజు రాత్రి గంగమును ఊరేగింపుగా పది కిలోమీటర్ల దూరంలో అనంతపురం గ్రామంలోని ఆలయానికి తీసుకువస్తారు. గంగమ్మ రాకతో అనంతపురం గ్రామంలో సంబరాలు మొదలవుతాయి. భక్తులు నిండు తిరుణాల రోజున రాత్రి తెల్లవారే వరకు అమ్మవారికి పూజలు చేస్తుంటారు. మరుసటి రోజున మైలు తిరుణాల ఉదయం జాతరలో అమ్మవారిని అంగరంగ వైభవంగా ఊరేగిస్తారు. అదే రోజు రాత్రి గంగమ్మ తిరిగి చాగలగుట్టపల్లికి తిరిగి ప్రయాణం కావడంతో జాతర ముగుస్తుంది. పూజలు జాతరలో భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారికి మొక్కులు చెల్లింపు చెప్పుకోదగ్గ విషయం అమ్మవారి జాతరలో పలు పూజలు ఇవే జాతర మొదలైనప్పుడు నుంచి అమ్మవారికి మూడు రోజులపాటు నిర్వహిస్తారు. ప్రధానంగా కళ్ళు ఈడిగ సామాజిక వర్గానికి చెందిన వారు కళ్ళు తీసుకొచ్చి అమ్మవారికి శాంతి చేస్తారు. ఆలయం ముందున్న మండపం యొక్క ప్రత్యేకత ఎవరికైనా భక్తులకు కడుపునొప్పి వస్తే ఆ సత్రంలో పడితే కడుపున అమ్మవారిపై దృఢనమ్మకం అమరావతి ప్రత్యక్షతంగా సిద్దులు పూజలు నిర్వహించి బలపడిన భక్తులు ప్రసాదాన్ని పంచిపెడతారు.

## గంగమ్మ జాతర చరిత్రలోకి వెళితే..

అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామంలోని పూర్వం అనంతపురం నుండి బయలుదేరిన గంగిరెడ్డులవాళ్ళ గోనె సంచుల నుండి బయలుదేరిన గంగమ్మదేవత పలు దేశాలు తిరిగి ప్రస్తుతం నెలకొన్న దేవాలయం వద్ద కొలువు తీరినది. ఒకానొక రోజు తిమ్మిరెడ్డి ఉత్తారెడ్డి (ప్యారం వాల్లు) అనే రైతు తన పొలమునకు కంచెకు కావాల్సిన కంప కొట్టి తొడుగులుగా వేసి ఎద్దులకు కట్టి లాగించుకొని పోవుటకు ప్రయత్నించినాడు. కానీ దేవత కొలువున్న చోట ఆ కంప తొడుగు కదలలేదు. రైతు సుమారు 7, 8 గాండ్ల ఎద్దులను బలమైన మోకులు కట్టి రాత్రి ప్రొద్దుపోయే వరకు మోకులు తెగేవరకు ప్రయత్నించి ఇండ్లకు చేరుకున్నారు. ఆ రాత్రికి ఆ రైతు తిమ్మిరెడ్డి ఉత్తరెడ్డి గారికి స్వప్నమున శ్రీ గంగమ్మ తల్లి ప్రత్యక్షమై నేను అండీ అనంతపురం నుండి వచ్చి కంపతొడుగు క్రింద నెలకొని ఉన్నాను అని స్వప్నము నందు చెప్పియున్నది. నాకు పూజలు చేసి, దేవాలయము నిర్మించమని కోరినది. ఉదయం లేవగానే కుటింబీకులతో కలిసి కంప తొడుగు ఉన్న స్థావరమునకు పూజలు చేసి కొబ్బరి కాయ కొట్టి చిన్నపాటి కట్టెతో కంప తొడుగు తొలగించడం సులువుగా జరిగినది. అపుడు అమ్మవారు అక్కడ రాయి రూపంలో దర్శనమైనది. తదుపరి ఆయన దేవాలయము నిర్మించినారు. ఆనాటి నుండి ఈ గ్రామమును అనంతపురం గ్రామంగా పిలువబడుచున్నారు.

శ్రీ శ్రీ గంగమ్మ దేవత అక్కడి నుండి చాగలగుట్టపల్లె (కుర్నూతల) యందు పల్లు వాళ్ళ ఇంటియందు నెలకొని నాకు గొల్లపల్లె చెల్లోల్ల (యాదవులు) తో, పూజలు చేయించమని కోరి ఉన్నది. చెల్లు వంశీయులు అమ్మ మాకు సంతానం లేదు. మాకు సంతాన భాగ్యము కలిగించినచో మేము పూజలు చేసుకుంటామని పూజించగా వారికి అమ్మవారు సంతాన భాగ్యము కలిగించినది. ఆనాటి నుండి ఈ నాటివరకు చెల్లు కుటింబీకులతో పూజలు జరుగుచున్నవి. నాటి నుండి నేటి వరకు చాగలగుట్టపల్లె (కుర్నూతల) నుండి అమ్మవారు ఏడాదికి ఒకమారు బయలుదేరి శివ రాత్రి మరుసటి రోజు పాల్గుణ శుద్ధ పాడ్యమి నాడు శ్రీ అనంతపురం గంగమ్మ జాతర వైభవంగా జరుపబడుతున్నది. భక్తులు అమ్మవారికి మొక్కుల రూపంలో అమ్మవారికి ప్రీతి పాత్రమైన కండ్లు, కోరలు రంగులతో అలంకరించుకొన్న చాందినిబండ్లు, నీలంబండ్లు, కుంకుమ బండ్లు కట్టుకుని బోనం వండుకుని అమ్మవారి దర్శనం చేసుకుని కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం గంగమ్మ తల్లి అని భక్తులు చెప్పుకుంటూ ఉన్నారు.

## జాతరకు చేరుకోవడానికి మార్గాలు..

కడప చిత్తూరు జాతీయ రహదారిలోని రామాపురం సమీపంలో నుంచి చిత్తూరు పడమర వైపు జాతరకు చేరుకోవచ్చు లక్కిరెడ్డిపల్లి రాయచోటి మార్గంలోని పున్నతుల క్లాస్ మర్రిచెట్టు వద్ద తూర్పు వైపు నుండి జాతరకు చేరుకోవచ్చు. రామాపురం రోడ్డు ప్రభుత్వ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న రోడ్డు నుండి గద్దగుండ రాచపల్లి చౌటపల్లి మార్గాల ద్వారా కూడా చేరుకోవచ్చు.

## భక్తులకు అని సౌకర్యాలు కల్పిస్తాం..



జాతరకు విచ్చేయు భక్తులకు ఎటువంటి ఔషధం అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు కలిగిస్తాం. ప్రత్యేకించి త్రాగునీరు పారిశుద్ధ సమస్యలు ఏర్పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు. అవసరమైన భక్తులకు వైద్య సౌకర్యం కల్పించుటకు వీలుగా జాతర సమయంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయవలసిందిగా వైద్యాధికారిని కోరడం జరిగింది.

శ్రీనివాసులు ఆలయ కార్యనిర్వహణ అధికారి

## చేపట్టవలసిన అభివృద్ధి పనులు..

ఆలయం వెనుకవైపు గాలిగో పురానికి దాతలు సహకారం ఎంతో అవసరం అలాగే వచ్చే రహదారులు

1. కడప రాయచోటి చిట్లూరు దగ్గర ముఖ ద్వారం
2. రాయచోటి వేంపల్లి రహదారి యందు లక్కిరెడ్డిపల్లి మర్రిచెట్టు వద్ద ముఖద్వారం
3. ఆలయ వద్ద పడమటి రాజగోపురం
4. ఆలయమునకు ఈసాన్యమున కోనేరు ఏర్పాటు చేయుట ఈ అభివృద్ధి పనులు చేయుటకు గాను విరివిగా విరాళములు ఇచ్చి ఆలయ అభివృద్ధికి పాటుపడాలని కోరుతున్నాను. కావున మీ వంతు ఆర్థిక సహాయం దేవస్థానం నగదు మరియు డీ.డి.ల రూపంలో కార్య నిర్వాహన అధికారి శ్రీగంగమ్మ దేవస్థానం అనంతపురం గ్రామం లక్కిరెడ్డిపల్లి మండలం పేరుపైన అందజేసి దేవస్థానం కార్యనిర్వహకాధికారి నుండి తగిన రసీదు పొందవలసిన అన్నారు.

## 35 ఎకరాల గంగమ్మ ఆలయ భూముల మాన్యం

18వ శతాబ్దం చివరి కాలంలో కడపను పాలిస్తున్న నవాబులు అమ్మవారి శక్తిని గ్రహించి నిత్యం పూజా కార్యక్రమం నిర్వహించడానికి అర్చకులకు 35 ఎకరాల భూమి మాన్యంగా కేటాయించారు. ఈ ఆలయ భూములు లక్కిరెడ్డిపల్లి గాలివీడు, చక్రాయపేట, రామాపురం మండలాలలో భూములు కలవన్నారు.

## 1 న బండలాగుడు పోటీలు

ప్రతి సంవత్సరం జాతర రోజున అఖిలభారత ఒంగోలు గిత్తల బండ లాగుడ పోటీలు మార్చి 1వ తేదీన జాతరలో నిర్వహిస్తారని కానాల గంగిరెడ్డి తెలిపారు. ఈ జాతర సందర్భంగా మార్చి 1వ తేదీన శనివారం ఉదయం 10 గంటల నుండి బ్రహ్మాండమైన ఒంగోలు గిత్తల ఓల్డ్ కేటగిరి విభాగానికి చెందిన గిత్తలతో బండలాగుదు పోటీలు నిర్వహిస్తారు. ఈ పోటీల్లో గెలుపొందిన వృషభరాలకు మొదటి బహుమతి 1,00,000 రెండవ బహుమతి 80,000,మూడోవ బహుమతి 60,000 నాలుగవ బహుమతి 40,000, ఐదవ బహుమతి 20,000, ఆరవ బహుమతి 10,000 ప్రధానం చేస్తామని నిర్వాహకులు కానాల గంగిరెడ్డి నంద్యాల వరద రెడ్డిలు బాలయ్య గారి పల్లి వాక్యములు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ రాష్ట్ర యువజన ,రవాణా క్రీడా శాఖ మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లక్ష్మీప్రసాద్ రెడ్డిలు ప్రారంభించనున్నారు.

కాలనీ స్థలం దురాక్రమణ చేస్తే

# కఠిన చర్యలు తప్పవు

తాసిల్దార్ భీమేశ్వరరావు



రికార్డులను పరిశీలిస్తున్న తహసిల్దార్

పీలేరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

మండల పరిధిలోని జాడ్ల గ్రామ పంచాయతీ గుట్ట కింద పల్లి మాదిగ పల్లి నందు సిద్దారెడ్డి అనే వ్యక్తి దౌర్జన్యంగా మాదిగ పల్లె కాలనీల వద్ద నాటుకున్న టెంకాయ చెట్లు నిమ్మ చెట్లను శనివారం అర్ధరాత్రి కూల్చివేసిన సంగతి తెలుసుకున్న పీలేరు తహసిల్దార్ భీమేశ్వరరావు సోమవారం ఉదయం తన సిబ్బందితో గ్రామాన్ని సందర్శించి గ్రామం కు సంబంధించిన భూమి రికార్డులను, మ్యాప్ ను పరిశీలించారు. గ్రామ సరిహద్దురాలను సర్వేర్ సహాయంతో చూసి పూర్తి స్థాయిలో సర్వే చేసి నివేదిక ఇవ్వాలని విలేజ్ సర్వేయర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మేము ఇక్కడ 100 సంవత్సరాలుగా కాపురం ఉంటున్నామని మా ఇండ్ల అనుకొని ప్రభుత్వం మాకు కేటాయించిన కాలనీ జాగాలు మాత్రమే మేము చెట్లు నాటుకున్నామని 40 సంవత్సరాలుగా నుండి చెట్లు పెంచి పోషించుకుంటున్నామని ఇప్పుడు దౌర్జన్యంగా కూల్చివేయడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా అనుభవంలో ఉన్న చెట్లు భూమి మాకే చెందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మొరపెట్టుకున్నారు ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దుద్దు రామకృష్ణ మాదిగ, పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్, గ్రామ రైతు దామోదర్ రెడ్డి, పీలేరు చరణ్ కుమార్, రెడ్డి కుమార్, నరసింహ, గంగాధర, కె.వి. పల్లి రాము, రాజేష్, వాల్మీకిపురం మండలం గంత బాలకృష్ణ, సీనియర్ నాయకులు ఈ పూరి వెంకటరమణ గ్రామస్తులు.

## హంస వాహనంపై ఊరేగిన పార్వతి పరమేశ్వరులు

కలకడ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :



పార్వతి పరమేశ్వరులు హంస వాహనంపై పురవీధులలో ఊరేగించారు. మండలంలోని దేవళం పేటలో వెలిసిన శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా ఆదివారం రాత్రి హంస వాహనంపై పార్వతీ పరమేశ్వరులు సమేతంగా ఊరేగింపు గావించ పడినట్లు ఆలయ ధర్మకర్త రవీంద్ర శర్మ పేర్కొన్నారు. మండలంలోని వడ్డెర కులస్తులు తమకు కేటాయించిన హంస వాహనమును రంగురంగుల పూలతో విద్యుత్ దీపాలతో అలంకరించి దేవళంపేట ఎర్రయ్య గారి పల్లి కలకడ పురవీధులలో మేనతారాలు బళ్లారి డబ్బులు డిజే డాన్సులు మధ్య ఘనంగా అంగరంగ వైభవంగా ఊరేగించారు. ఈ ఊరేగింపులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవుని కృపకు పాత్రులు అయ్యారు. ఊరేగింపు నందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ రామాంజనేయులు బందోబస్తు నిర్వహించారు.

## ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదు




రాయచోటి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి ఎస్పి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని, జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు తెలిపారు.

## వైభవంగా నంది విగ్రహా ప్రతిష్ట



వాల్మీకిపురం ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:

పట్టణ సమీపంలోని వీరభద్రాద్రి(వీరన్న కొండ)పై వెలసిన శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో శివరాత్రి మహోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు కొండపై ఆలయంలో వేకువజామున వీరభద్రస్వామికి అభిషేకం, అర్చన,విశేష అలంకరణాలతో ప్రత్యేక పూజలు జరిగాయి. అనంతరం హోమాలు, నందీశ్వరుడి విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. మంగళవారం నుండి రెండు రోజుల పాటుగా కొండపై శివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు.

## శివరాత్రి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

చాపాడు. ఫిబ్రవరి 24. ప్రభాతవార్త.



శివరాత్రి ఉత్సవాలు జరిగే ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం ప్రముఖ పుణ్యక్షేత్రం, ప్రతి యేటా శివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తుంటారు. కాలజ్ఞాన వేత్త శ్రీమద్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి స్వయంగా శిల్పం చెక్కి ప్రతిష్టించిన ఆలయం అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కోరికలు తీర్చే భక్తుల కొంగుబంగారంగా వెలిసి యు న్నాడుశ్రీ వీరభద్ర స్వామి. ప్రతి ఏటా శివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తుంటారు. ఈ సందర్భంగా శివరాత్రి రోజున స్వామివారికి ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలతో పాటు, గ్రామోత్సవం, గురువారం బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ పెరుగు వీరనారాయణ యాదవ్, కార్యనిర్వహణాధికారి శ్రీనివాసులు తెలిపారు. శివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు వారు తెలిపారు.

## జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం



యర్రగుంట్ల ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అంగన్వాడి టీచర్స్ జరుగుతున్నా జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి షంషుద్దీన్, సర్వ శిక్ష అభినయ్ అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ నిత్యానంద రాజుసందర్శించారు. విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ అంగన్వాడి ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థకు మూల స్తంభాలని శిక్షణలో నేర్చుకున్న అంశాలు తప్పకుండా పాఠశాల స్థాయిలో ఆచరించి పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సత్యానంద రాజు మాట్లాడుతూ మూడు నుండి ఐదేళ్ల గ్రూప్ పిల్లల్లో హోలిస్టిక్ డెవలప్మెంట్ సాధించే క్రమంలో స్వేచ్ఛ యుత వాతావరణం కల్పించాలని , పిల్లల అభిప్రాయాలకు విలువ నివ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి లో శివప్రసాద్, రామాంజనేయ రెడ్డి, కెఆర్పి చంద్రబాబు రెడ్డి, డిఆర్పీలు, సిఆర్పిలు, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శివరాత్రి మహోత్సవ వేడుకలు

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త):



పట్టణంలోని బోయనపల్లె గ్రామంలో 26 మరియు 27వ తేదిలలో శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయాలు శ్రీశ్రీశ్రీ వడ్డమాని కోనేటయ్య స్వాముల సజీవ సమాధివద్ద శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు కే.వి.నారాయణరావు తెలిపారు. ఇందులో భాగంగా 26వ తేది బుధవారం ఉదయం 6 గంటలకు పూజా కార్యక్రమాలు, తదుపరి 9 గంటలకు మహాభిషేకం, 11 గంటలకు శ్రీ పార్వతి పరమేశ్వర్ల కళ్యాణ మహోత్సవాలు అన్న ప్రసాద వితరణ జరగనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 2గంటలకు గ్రామోత్సవం కలదన్నారు. అలాగే 27వ తదేఇ పూజా కార్యక్రమాలు, మహాభిషేకం, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో భక్తులు విరివిగా పాల్గొని తమ భక్తినిచాటుకోవాలన్నారు.

## జగన్ నీకోసం రాజ్యాంగం మార్చాలా



పులివెందుల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :

వైయస్ జగన్మోహన్ రెడ్డి కోసం రాజ్యాంగంలోని నియమ నిబంధనలను మార్చాలా అని ప్రజా సమస్యల గురించి కాకుండా కేవలం సంతకం చేయడానికి మాత్రమే వైకాపా అధినేత మాజీ సీఎం, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లారని పులివెందుల నియోజవర్గం తెదేపా ఇంచార్జి బీటెక్ రవి అన్నారు. పులివెందులలోని తెదేపా కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవగాహన లోపం వలన వేల కోట్లు ఖర్చు చేసినా పులివెందుల ప్రాంతంలో తాగునీరు, రోడ్డు సమస్యలు ఉన్నాయని అవి చర్చించేందుకు అసెంబ్లీకి వస్తారని ఆశించారని కానీ ఏదో హైదరాబాద్ ,బెంగళూర్ లలోని లోటస్ పాండ్ కు వచ్చినట్లుగా అసెంబ్లీకి వచ్చి అరగంటలోనే ప్రతిపక్ష హోదా కావాలి అంటూ డ్రామా ఆడి వెళ్లిపోయారన్నారు. ప్రతిపక్ష హోదా ఇవ్వడం అనేది సీఎం చంద్రబాబు నాయుడు చేతిలోగాని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతిలో గాని లేదన్న విషయం జగన్ మోహన్‌రెడ్డికి తెలియక పోవడం ఆయన రాజకీయ అవగాహనకు నిదర్శనం అన్నారు. రాజ్యాంగంలోని విధి విధానాల ప్రకారమే ప్రతిపక్ష హోదా లభిస్తుంది అని నీకు ప్రతి పక్ష హోదా ఇవ్వడానికి రాజ్యాంగం మార్చాలా అని ఆయన జగన్ ను ప్రశ్నించారు. శాసన సభకు 60 రోజులు హాజరు కాకపోతే సభ్యత్వం రద్దు అవుతుందని స్పీకర్ నిబంధనలు చెప్పడంతో మిగిలిన ఎమ్మెల్యేల ఒత్తిడి మేరకే వైఎస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లారు తప్ప ప్రజల కోసం కాదు అన్నారు. అసెంబ్లీకి హాజరు కాకుండా వుండటం వలనే ఉపఎన్నిక వస్తుంది అన్న విషయం తెలుసుకోవాలి అన్నారు. వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో మున్సిపాలిటీని తెదేపా కైవసం చేసుకోవడం తథ్యమని అపుడు మీకు ప్రజా వ్యతిరేకత అర్థం అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు అక్కుల గారి విజయ్ కుమార్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్లపై వాహనాలు నిలిపితే చర్యలు తప్పవు

బద్వేల్ అర్బన్, ఫిబ్రవరి 24 ,ప్రభాతవార్త

రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపి ట్రాఫిక్ అంతరాయానికి పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అర్బన్ రాజగోపాల్ అన్నారు. సోమవారం సాయంత్రం సిఐ రాజగోపాల్ పలు ప్రధాన రహదారులలో వాహనాల తనిఖీ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ప్రతి వాహనదారుడు రహదారి భద్రత పైన అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఇదే సరైన మార్గమని ఆయన విద్యార్థులకు సూచించారు. 18 సంవత్సరాల లోపు వయసు గల ఎవరు డ్రైవింగ్ చేయరాదని చెప్పారు. డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికి లైసెన్స్ తప్పనిసరి అన్నారు. అత్యధిక మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లే జరుగుతున్నాయని , కుటుంబంలో ఒకరి మరణం అందరినీ బాధిస్తుందని అందుకే డ్రైవింగ్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అంతేగాక ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించి రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇద్దరి కంటే ఎక్కువ మంది టు వీలర్ పైన వెళ్లకూడదని, ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఆయన తెలిపారు.



## శివాలయాలకు ప్రసిద్ధి రాజంపేట..!

- ఘనంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)

శైవ క్షేత్రాలకు అన్నమయ్య జిల్లాలోని రాజంపేట ప్రసిద్ధి చెంది ఉంది. పురాతన చరిత్ర కలిగిన ఎన్నో చారిత్రాత్మక విశేషాలతో కూడిన శైవ పుణ్య స్థలాలకు నెలవుగా విరాజిల్లుతుంది. బుధవారం మహాశివరాత్రిని పురస్కరించుకొని ఈ ప్రాంతంలోని అన్ని శివాలయాలు వేడుకలకు సిద్ధమయ్యాయి. ఇప్పటికే శైవక్షేత్రంగా ప్రసిద్ధి చెంది పరశురామ ప్రభువు మాతృహత్యా పాతకాన్ని రూపుమాపిన క్షేత్రంగా విరాజిల్లుతున్న రాజంపేట మండలంలోని అత్తిరాలలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు నాలుగురోజుల క్రితమే అంకురార్పణతో మొదలయ్యాయి. ఈ క్షే త్రానికి బ్రహ్మోత్సవాల్లో కడప, అన్నమయ్య, నెల్లూరు జిలా ల నుండి లక్ష మందికి పైగా హాజరవ్వడం ఆనవాయితీ. ఈ బ్రహ్మోత్సవాల్లో ఇప్పటికే తీర్థ ఉత్సవం, పిగిలికూట ఉత్సవాలు పూర్తయ్యియి. అత్తిరాల బ్ర హ్మోత్సవాలను పురస్కరించుకొని ఆర్టీసి రాజంపేట, రైల్వేకోడూరు సెగ్మెంట్స్ నుండి ప్రత్యేక బస్సులు నడుపుతుంది. బ్రహ్మోత్సవాల్లో మహా శివరాత్రి, స్వా మివారి కళ్యాణోత్సవం, బ్రహ్మ రథోత్సవ ఉత్సవాలు ముఖ్యమైనవి. చెయ్యేరు నది పొడవునా పురాతన చరిత్రకు సాక్ష్యంగా పదికి పైగా శివాలయాలు వెలసి ఉన్నాయి. నాలుగేళ్ల క్రితం వరదలతో చెయ్యేరు నది ముంపుకు గురవ్వడంతో పులపుత్తూరులో పురాతన శివాలయం కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. రాజంపేట మండలం తాళ్లపాకలో 11వ శతాబ్దం నాటి శ్రీ సిద్దేశ్వర ఆలయం 10 శతాబ్దాలుగా పూజలందుకుంటూ వస్తోంది. శ్రీ వెంకటేశ్వరునిపై 32వేల సంకీర్తనార్చన చేసిన అన్నమాచార్యులు ఆరాధించిన శ్రీ సిద్దేశ్వరస్వామి ఆలయం ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలో నడుపబడుతున్నది. తాళ్లపాకకు సమీపంలోని మదనగోపాలపురంలో పంచముఖేశ్వరాలయం ఉంది. చెయ్యేరు నది ఒడ్డున గుండ్లూరు వద్ద శ్రీ అగస్థీశ్వరస్వామి ఆలయం భక్తుల పూజలతో ఆధ్యాత్మికంగా వెలిగిపోతున్నది. ఈ ఆలయంలో కార్తీక మాసంలో ఏదో ఒక సోమవారం ఆలయం గర్భగుడిలో నీటి బుగ్గ వస్తుండడం విశేషం. తన కళ్లను పెకిలించి ఇచ్చిన భక్తకన్నప్ప జన్మస్థలంగా గుర్తించబడిన రాజంపేట పట్టణానికి 4 కిలోమీటర్ల దూరంలో ఊటుకూరులో పురాతన చరిత్రకు సాక్షంగా శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయం ఉది. ఈ ఆలయంలో కార్తీక మాసంతో పాటు మహా శివరాత్రి, ప్రతి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ వస్తున్నారు. రాజంపేట పట్టణ ప్రధాన రహదారిలో పురాతన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తుల కొంగు బంగారంగా ఉంది. మహా శివరాత్రిని పురస్కరించుకొని ఆయా శివాలయాల కమిటీలు భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి. రుద్రాభిషేకాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజము నుండే శివాలయాలకు భక్తులు పోటెత్తనున్నారు. చారిత్రాత్మక విశేషాలతో కూడిన శైవక్షే త్రం అత్తిరాలలో ప్రభుత్వ అధికారులు భక్తులు లక్షకు పైగా వస్తారని ఊహించి తదనుగుణంగా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో పర్యవేక్షణ చేస్తున్నారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు వీలుగా ఆరోగ్య, రెవిన్యూ పోలీసు, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, అగ్నిమాపక, పోలీసు తదితర ప్రభుత్వ శాఖల అధికారులు రెండు రోజుల నుండే పర్యవేక్షిస్తున్నారు. అత్తిరాలలో భక్తులకు అసౌకర్యం కలుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాలు జరిగాయి. కాగా అత్తిరాలలో శ్రీ త్రేతేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి రోజైన బుధవారం ఉదయం కపాలేశ్వర ఉత్సవం, రాత్రి శిఖర దీపారాధన, హంసవాహన సేవ, లింగార్చన లింగోద్భవం, నంది ఉత్సవ సేవలు నిర్వహిస్తారు. గురువారం బ్రహ్మోత్సవాల్లో భాగంగా అత్తిరాలలో స్వామివారి కళ్యాణోత్సవం, పెండ్లికొడుకు గుర్రపు వాహనం, గజ వాహన సేవలు, శుక్రవారం రథోత్సవం జరగనుంది. భక్తుల సౌకర్యార్థం అత్తిరాలలో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అత్తిరాలకు విచ్చేసే భక్తులకు వివిధ సేవా సంస్థలు బుధవారం నుండి మూడు రోజుల పాటు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మహా శివరాత్రిని పురస్కరించుకొని పండ్లు, పూలు ధరలు



## ప్రతి షాపుకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి

బద్వేల్ అర్బన్ ,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి షాప్‌కు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి అని మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఒక్క షాప్ కు ట్రేడ్ లైసెన్స్ వుండవలెననీ, ట్రేడ్ బకాయిలు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా వెంటనే సమీప సచివాలయం నందు చెల్లించాలన్నారు. మార్చ్ ఒకటోతారీఖు నుండి యాభై శాతం అపరాధ రుసుంతో ట్రేడ్ బకాయిలు చెల్లించవలసి వుంటుందన్నారు. ట్రేడ్ లైసెన్సు ఎవరైనా రెన్యూవల్ చేసుకొని వారు వుంటే ఈ నెలాఖరు వరకు టైం వున్నప్పటికీ సర్వర్ సమస్యలు తలెత్తే అవకాశం వుండొచ్చు. కావున తక్షణమే సంబంధింత సచివాలయములోని శానిటరీ సెక్రటరీని సంప్రదించి రెన్యూవల్ చేసుకోవలెనని విజ్ఞప్తి చేసారు.